News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :209 | ఖమ్మం | మంగళవారం సెప్టెంబర్ 9, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఎల్లంపల్లి నుంచి మూసీకి
# గోదావరి నీళ్లు ..


- మూసీ ప్రక్షాళన ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమవుతుంది: రేవంత్ రెడ్డి
- ఉస్మాన్ సాగర్ వద్ద గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన
- నగర ప్రజల దాహార్తి తీర్చడానికే ఈ పథకం తీసుకువచ్చామన్న ముఖ్యమంత్రి
- సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకు వెళతామని వ్యాఖ్య

### ఎవరడ్డొచ్చినా ప్రాజెక్టును పూర్తి చేస్తం: సీఎం రేవంత్




గోదావరి జలాలను హైదరాబాద్ కు మల్లన్నసాగర్ నుంచి తీసుకురావడం లేదని.. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తీసుకొస్తామని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి. తాటి చెట్టులా పెరిగినా హరీశ్ రావుకు బుద్ధి పెరగలేదని ఫైర్ అయ్యారు. ఎల్లంపల్లి కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. గండిపేటలో గోదావరి తాగునీటి పథకానికి సీఎం రేవంత్ం శంకుస్థాపన చేశారు. ఫేజ్ 2,ఫేజ్ 3 పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. హైదరాబాద్ నగర దాహార్తి తీర్చడానికే ఈ ప్రాజెక్ట్ చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాల చొరవ వల్లే హైదరాబాద్ ప్రజల దాహం తీరుతుందని చెప్పారు. ఎవరడ్డొచ్చినా మూసీ ప్రక్షాళన చేస్తామన్నారు. త్వరలో మహారాష్ట్ర సీఎంను కలిసి తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణంపై చర్చిస్తామని చెప్పారు. తుమ్మిడి హట్టి దగ్గర 150 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు కట్టి తీరుతామని.. రంగారెడ్డి,వికారాబాద్, చేవేళ్లకు సాగునీరందిస్తామన్నారు రేవంత్. కలిసి రావాలని..

వివరాలు 2లో..



## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు
# సర్వం సిద్ధం

- ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్, సాయంత్రానికే ఫలితాలు
- ఎన్డీఏ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి తరఫున జస్టిస్ సుదర్శన్ రెడ్డి పోటీ
- సంఖ్యాబలంతో ఎన్డీఏకు స్పష్టమైన ఆధిక్యం, గెలుపు దాదాపు ఖాయం
- ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించిన వైసీపీ
- ఓటింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్, బిజూ జనతాదళ్ నిర్ణయం
- పార్టీలకు అతీతంగా ఓటు వేయాలని ఎంపీలను కోరిన సుదర్శన్ రెడ్డి

దేశ రాజకీయాలు ఆసక్తిగా గమనిస్తున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది. మంగళవారం జరగనున్న ఈ ఎన్నికలో అధికార ఎన్డీఏ కూటమి, ప్రతిపక్ష ఇండియా కూటమి మధ్య పోరు నెలకొంది. ఎన్డీఏ తరఫున సీనియర్ నేత, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పోటీ చేస్తుండగా, ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలుగుతేజం జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి బరిలో నిలిచారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల

వివరాలు 2లో..

# కనిపిస్తే కాల్చేయండి...
## 19 మంది మృతి..!





- సోషల్ మీడియాపై నిషేధానికి వ్యతిరేకంగా నేపాల్‌లో తీవ్ర నిరసనలు
- ఖాట్మండులో హింసాత్మకంగా మారిన యువత ఆందోళన
- నిషేధంతో పాటు ప్రభుత్వ అవినీతిపై కూడా యువత ఆగ్రహం
- పార్లమెంట్ ముట్టడికి యత్నం.. ఖాట్మండులో కర్ఫ్యూ విధింపు
- ఇతర ప్రధాన నగరాలకూ పాకిన ఆందోళనలు

ఖాట్మండు: నేపాల్‌లో Z-జెన్ యువత చేపట్టిన ఉద్యమం తీవ్ర హింసాత్మకంగా మారింది. రోజురోజుకు ఉద్యమం తీవ్రరూపం దాల్చుతుండటంతో అప్రమత్తమైన ప్రభుత్వం షూట్ ఎట్ సైట్ (కనిపిస్తే కాల్చివేత) ఆర్డర్స్ జారీ చేసింది.

వివరాలు 2లో..





## ట్రంప్ అవకాశ వాద స్వభావం కలిగిన వ్యక్తి..

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 08: భారత్, అమెరికాల మధ్య బంధం చాలా ప్రత్యేక మైందంటూ ప్రధాని నరేంద్ర మోదీ ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తడం, ఆ వెంటనే ట్రంప్ భావాలు, ఇరుదేశాల సంబంధాల పై

వివరాలు 2లో..

### 10 రోజుల్లో రాష్ట్రానికి
## 23,592 మెట్రిక్ టన్నుల యూరియా..!



అమరావతి, సెప్టెంబర్ 08: రాష్ట్రం లోని రైతులకు ప్రభుత్వం ఊరట కలిగించే వార్త వినిపించింది. రాష్ట్రంలో యూరియా సమస్యల పై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం సుమారుగా 80,500 మెట్రిక్ టన్నుల

వివరాలు 2లో..



### అందరం కలిసికట్టుగా పని చేసి
## రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలి

- రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని వ్యాఖ్య
- పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వంలో ఏదో పదవి ఇస్తామని హామీ
- మహేశ్ కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం, మంత్రివర్గం అండగా ఉంటుందని వెల్లడి

రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం దేశానికి ఎంతో అవసరమని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు శ్రమించిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒక అవకాశం తప్పకుండా లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేపట్టిన ప్రతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రివర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆయన స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం

వివరాలు 2లో..

### ఉప రాష్ట్రపతి ఎన్నికకు
## బీఆర్ఎస్ దూరం

- ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నట్టు బీఆర్ఎస్ సంచలన ప్రకటన
- ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్
- రైతుల సమస్యలపై నిరసనగా ఈ నిర్ణయం
- తెలంగాణలో యూరియా కొరతను పట్టించుకోవడం లేదని ఆరోపణ

వివరాలు 2లో..



### 100 రోజుల్లో మేడారం అభివృద్ధి
## పనులు పూర్తి చేయాలి



అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి లోకల్ సెంటిమెంట్ ను గౌరవించడంతో పాటు స్థానిక నిపుణులు,పూజారుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మేడారం అభివద్ధికి సంబంధించిన

వివరాలు 2లో..

## తెలంగాణ బీజేపీ రాష్ట్ర కమిటీ ప్రకటన




- ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, 8 మంది రాష్ట్ర ఉపాధ్యక్షులతో కమిటీ ఏర్పాటు
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా గౌతంరావు, వీరేందర్ గౌడ్, వేముల అశోక్
- ఉపాధ్యక్షులుగా బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు

బీజేపీ తెలంగాణ కమిటీని ప్రకటించింది. 8 మందికి వైస్ ప్రెసిడెంట్లుగా..ముగ్గురికి ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇచ్చింది. వీరితో పాటు 8 మందిని కార్యదర్శులుగా నియమించింది బీజేపీ. ఒకరికి ట్రెజరర్, మరొకరు జాయింట్ ట్రెజరర్ గా నియమించింది. వైస్ ప్రెసిడెంట్లుగా బూరనర్సయ్య గౌడ్, కాశం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, జయశ్రీ, కొల్లి మాధవి, గోపి, రాఘునాథ్ రావు, బండ కార్తీక రెడ్డిలను నియమించారు. ఇక ముగ్గురు గౌతమ్ రావు,

వివరాలు 2లో..

### డ్వాక్రా మహిళలకే బతుకమ్మ చీరలు..
# ప్రభుత్వం కీలక నిర్ణయం



బతుకమ్మ పండుగ సమీపిస్తున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం చీరల పంపిణీపై కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసారిగా అందిస్తున్న ఈ కానుక విషయంలో గత విధానానికి భిన్నంగా కొత్త నిబంధనలను అమలు చేయనుంది. ఈసారి 'అక్కా-చెల్లెళ్లకు మీ రేవంతన్న కానుక' పేరుతో కేవలం స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా) సభ్యులకు మాత్రమే

వివరాలు 2లో..

- 'రేవంతన్న కానుక' పేరుతో బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు
- ఈసారి కేవలం స్వయం సహాయక సంఘాల మహిళలకే చీరలు
- ఒక్కో సభ్యురాలికి ఒకటి కాదు, రెండు చీరలు అందించాలని నిర్ణయం
- గతంలో ఆధార్ ఉన్న ప్రతి మహిళకూ ఒక చీర పంపిణీ
- చేనేత సహకార సంఘాల నుంచి చీరల సేకరణకు కసరత్తు
- నాణ్యతపై గతంలో వచ్చిన విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం జాగ్రత్తలు

## ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో ఈ ఎన్నికను రెండు ప్రధాన కూటముల మధ్య బలపరీక్షగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

**పోలింగ్.. సాయంత్రానికే ఫలితం**

ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పార్లమెంట్ భవన్‌లో జరగనుంది. ఉభయ సభలకు చెందిన ఎంపీలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. పోలింగ్ ముగిసిన వెంటనే, సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. అదే రోజు రాత్రికి ఫలితాలు వెల్లడించి, దేశ నూతన ఉపరాష్ట్రపతి ఎవరో ప్రకటించనున్నారు.

**సంఖ్యాబలం ఎవరికెంత?**

ఉపరాష్ట్రపతిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజీలో లోక్‌సభ, రాజ్యసభకు చెందిన మొత్తం 781 మంది ఎంపీలు ఉన్నారు (ప్రస్తుతం 7 స్థానాలు ఖాళీగా ఉన్నాయి). గెలుపునకు 391 ఓట్ల మ్యాజిక్ ఫిగర్ అవసరం. అధికార ఎన్డీఏ కూటమికి సొంతంగా 425 మంది ఎంపీల బలం ఉంది. దీనికి తోడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 మంది ఎంపీలు కూడా మద్దతు ప్రకటించడంతో వారి సంఖ్య 436కు చేరింది. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మలివాల్ కూడా ఎన్డీఏ అభ్యర్థికే ఓటు వేయనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ప్రతిపక్ష ఇండియా కూటమికి 324 మంది ఎంపీల మద్దతు ఉంది. సంఖ్యాబలం పరంగా ఎన్డీఏ అభ్యర్థి గెలుపు దాదాపు ఖాయంగా కనిపిస్తున్నప్పటికీ, గత ఎన్నికలతో పోలిస్తే ఆధిక్యం తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2022లో జగదీప్ ధన్‌ఖడ్ 346 ఓట్ల భారీ మెజారిటీతో గెలవగా, ఈసారి ఆధిక్యం 100 నుంచి 125 ఓట్ల మధ్య ఉండొచ్చని భావిస్తున్నారు.

**పోటీలో ఉన్న అభ్యర్థులు వీరే**

ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ (67) తమిళనాడుకు చెందిన సీనియర్ బీజేపీ నేత. వాజ్‌పేయి హయాంలో కోయంబత్తూరు నుంచి రెండుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేస్తున్నారు. సౌమ్యుడిగా, వివాదరహితుడిగా పేరున్న ఆయన రాజ్యసభ ఛైర్మన్ పదవికి సరైన వ్యక్తి అని బీజేపీ ప్రచారం చేస్తోంది. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి (79) తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి. ఛత్తీస్‌గఢ్‌లో ప్రభుత్వ మద్దతున్న సల్వాజుడుంను రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించడం, నల్లధనంపై దర్యాప్తునకు ఆదేశించడం వంటి సంచలన తీర్పులతో ఆయన దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయానికి ప్రతీకగా ప్రతిపక్షాలు ఆయన్ను నిలబెట్టాయి. ఆదివారం ఎంపీలను ఉద్దేశించి విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో, జస్టిస్ సుదర్శన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఒక ఎన్నిక కాదని, భారత స్ఫూర్తిని నిలబెట్టే ఓటు అని ఆయన పేర్కొన్నారు.

**ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్, బీజేడీ**

ఈ ఎన్నికలో ఓటింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ, ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్ (బీజేడీ) నిర్ణయించాయి. కేంద్రంలోని ప్రభుత్వంతో పాటు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా తమకు వ్యతిరేకత ఉందని, అందుకే ఈ ఎన్నికను బహిష్కరిస్తున్నామని బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సురేశ్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ మద్దతు అవసరం లేదని ఒక కేంద్ర మంత్రి వ్యాఖ్యానించడం కూడా ఈ నిర్ణయానికి ఒక కారణమని ఆయన స్పష్టం చేశారు. అటు బీజేడీ కూడా రెండు కూటములకు సమదూరం పాటించాలని నిర్ణయించుకున్నట్లు ఆ పార్టీ ఎంపీ సస్మిత్ పాత్ర తెలిపారు.

మంగళవారం ఉదయం పంజాబ్ పర్యటనకు వెళ్లే ముందు ప్రధాని నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. ఎన్నికల ప్రక్రియ కోసం ఎన్డీఏ తరఫున కిరణ్ రిజిజు, శ్రీకాంత్ షిండే, రామ్మోహన్ నాయుడు... ఇండియా కూటమి తరఫున నాసిర్ హుస్సేన్, మాణికం ఠాగూర్, శక్తిసిన్హ్ గోహిల్ పోలింగ్ ఏజెంట్లుగా వ్యవహరించనున్నారు.

## ఉప రాష్ట్రపతి ఎన్నికకు బీఆర్ఎస్ దూరం

దేశవ్యాప్తంగా ఆసక్తి రేపుతున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్‌కు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఈరోజు ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడిన బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు సురేశ్ రెడ్డి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్‌తో సుదీర్ఘంగా చర్చించిన తర్వాతే, అన్ని కోణాల్లో ఆలోచించి ఓటింగ్‌లో పాల్గొనకూడదని నిర్ణయానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా యూరియా కొరత రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోందని, ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పలుమార్లు కోరినా వారు విఫలమయ్యారని సురేశ్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వాల వైఫల్యానికి నిరసన తెలిపేందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నామని, బ్యాలెట్‌పై 'నోటా'కు అవకాశం లేనందున ఎన్నిక ప్రక్రియకు దూరంగా ఉంటున్నామని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తోందని కూడా ఆయన ఆరోపించారు. రేపు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరఫున సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇద్దరు అభ్యర్థుల పట్ల తమకు అపారమైన గౌరవం ఉందని, వారు తమ రంగాల్లో నిష్ణాతులని సురేశ్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఒక అభ్యర్థి తమ రాష్ట్రానికి చెందినవారే అయినప్పటికీ, రైతుల సమస్యలకే తమ పార్టీ మొదటి ప్రాధాన్యం ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## 10 రోజుల్లో రాష్ట్రానికి 23,592 మెట్రిక్ టన్నుల యూరియా.!

మొదటి పేజీ తరువాయి

యూరియా అందుబాటులో ఉందని అధికారులు సీఎంకు వివరించారు. మరో పది రోజుల్లో 23,592 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి వస్తోందని తెలిపారు. అలాగే కాకినాడ రేవుకు వచ్చే నౌకలో 7 ర్యాక్ ల యూరియాను ఏపీకి ఇవ్వాలని కేంద్ర మంత్రిని చంద్రబాబు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. రెండు తెలుగు రాష్ట్రాల రైతులను ఇప్పుడు ప్రధానంగా ఇబ్బంది పెడుతున్న సమస్య యూరియా. సకాలంలో వర్షాలు కురిసినప్పటికీ, అవసరమైన మేరకు యూరియా అందుబాటులో లేకపోవటంతో రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. డిమాండ్?కు అవసరమైన మొత్తంలో యూరియా అందుబాటులో ఉందని ప్రభుత్వాలు చెప్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం వాస్తవాలు వేరేగా ఉంటున్నాయి. యూరియా, ఎరువుల కోసం సొసైటీల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. కేంద్రాల వద్ద క్యూ లైన్లు, రాత్రి వేళ జాగారాలు కూడా అక్కడక్కడా చోటు చేసుకుంటున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతులకు ప్రభుత్వం తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో యూరియా సరఫరా, తురకపాలెం మరణాలు, ఉల్లి కొనుగోళ్లు వంటి అంశాల పై సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా అంశం పై ఆరా తీసిన చంద్రబాబు రైతులకు యూరియా సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. 23,592 మెట్రిక్ టన్నుల యూరియా మరో పది రోజుల్లోగా ఏపీకి రాబోతున్నట్లు తెలియజేశారు. ఈ నేపథ్యంలో యూరియా సమస్య లేకుండా చూడాలన్న సీఎం ఎవరైనా యూరియా బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మరో వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల కేటాయింపు పై కేంద్రమంత్రి జేపీ నడ్డా తోనూ సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడ రేవుకు వస్తున్న నౌకలో ఏడు ర్యాక్ లను యూరియాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించాల్సిందిగా జేపీ నడ్డాను చంద్రబాబు కోరారు. చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతులకు యూరియా ఇబ్బందులు తప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు వచ్చే రబీ సీజన్‌లోనూ రైతుకు యూరియా పంపిణీ పై ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

# కనిపిస్తే కాల్చేయండి...

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తోన్న నిరసనకారులను కనిపిస్తే కాల్చిపడేయండని ఆదేశించింది.

గత నాలుగు రోజులుగా కేపీ శర్మ ఓలీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చిన నిరసన తెలుపుతున్న యంగ్ జనరేషన్ సోమవారం (సెప్టెంబర్ 8) నేపాల్ పార్లమెంట్ ముందు భారీ ప్రొటెస్ట్ చేపట్టింది. ఈ క్రమంలోనే వేలాది మంది నిరసనకారులు పార్లమెంట్ భవనంలోకి దూసుకెళ్లారు. ఆందోళనకారులు పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశించడంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది వెంటనే అప్రమత్తమైన పోలీసులు, భద్రతా దళాలు నిరసనకారులపై రబ్బర్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసులు కాల్పుల్లో గాయపడి వివిధ ప్రాంతాల్లో 16 మంది మృతి చెందగా.. దాదాపు 100 మందికి పైగా యువత గాయపడ్డారు. యువత చేపట్టిన ఉద్యమం తీవ్రరూపం దాల్చుతుండటంతో నేపాల్ రాజధాని ఖాట్మండు, న్యూ బనేశ్వర్, పోఖారా, బుత్వాల్, భైరహవా, ఇటాహరి, రూపందేహి, సున్సారీతో పాటు పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. కఠినమైన ఆంక్షలను అమలు చేశారు. బహిరంగ సభలు, ర్యాలీలు, సిట్-ఇన్‌స్ట్రక్షన్‌లపై నిషేధం విధించారు. ఉద్యమం హింసాత్మకంగా మారిన ప్రాంతాల్లో షూట్ ఎట్ సైట్ ఆర్డర్స్ జారీ చేశారు అధికారులు. నిరసనకారులను కనిపిస్తే కాల్చివేయాలని ఆదేశించారు.

**అసలేం జరిగిందంటే..?**

నేపాల్?లో సోషల్ మీడియా బ్యాన్ చేయడంతో యువత పెద్దఎత్తున నిరసనలకు దిగారు. ప్రభుత్వం తమ వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాస్తోందంటూ ఆందోళనబాట పట్టారు. 2025, సెప్టెంబర్ 4న ఫేస్ బుక్, యూట్యూబ్, ట్విట్టర్, వాట్సాప్ తదితర 26 సోషల్ మీడియా ప్లాట్ ఫామ్?లను ప్రభుత్వం బ్యాన్ చేయడంతో ఉద్యమం మొదలైంది. దీంతో విప్లవం వైపుగా అక్కడ పరిస్థితులు మారుతున్నాయి. ప్రభుత్వ అవినీతి బయటకు రావద్దనే బ్యాన్ చేశారని నిరసనకారులు ఆరోపిస్తున్నారు.

మరోవైపు ప్రభుత్వం ఈ చర్యను సమర్థించుకుంటోంది. ప్రభుత్వ పాలసీల్లో భాగంగానే సామాజిక మాధ్యమాలను బ్యాన్ చేసినట్లు చెబుతున్నారు. గైడ్ లైన్స్ పాటించనందున పలు సైట్లను బ్యాన్ చేసినట్లు ప్రధాన మంత్రి శర్మ ఓలి తెలిపారు. దేశాన్ని తగ్గించాలని చూస్తే ఎలాంటి మాధ్యమాలనైనా బ్యాన్ చేస్తామని ఆయన తెలిపారు.

## డ్వాక్రా మహిళలకే బతుకమ్మ చీరలు.. ప్రభుత్వం కీలక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. అంతేకాకుండా, ఒక్కో సభ్యురాలికి ఒకటి చొప్పున కాకుండా రెండేసి చేనేత చీరలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 21 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో 'ఇందిరా మహిళా శక్తి' పథకం కింద ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో ఆధార్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఒక చీరను బహుమతిగా ఇచ్చేవారు. అయితే, రేవంత్ రెడ్డి సర్కార్ ఆ పద్ధతిని మార్చేసి, కేవలం డ్వాక్రా సంఘాల్లో క్రియాశీలకంగా ఉన్న మహిళలకే ఈ కానుకను పరిమితం చేసింది. దీనికోసం పట్టణ ప్రాంతాల్లో మెప్మా, గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్‌డీఓ ద్వారా అర్హులైన సభ్యుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.

చీరల సేకరణ బాధ్యతను చేనేత సహకార సంఘాలకు అప్పగించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోనే సుమారు 9 లక్షలకు పైగా చీరలు అవసరమని అధికారులు అంచనా వేశారు. ఈ నెల 15వ తేదీ నాటికి చీరలు జిల్లాలకు చేరుకునేలా కసరత్తు చేస్తున్నారు. అయితే, పండుగకు కొద్దిరోజుల సమయం మాత్రమే ఉండటంతో ఇంత పెద్దమొత్తంలో చీరలను సకాలంలో పంపిణీ చేయడం అధికారులకు సవాలుగా మారింది.

గతంలో పంపిణీ చేసిన బతుకమ్మ చీరల నాణ్యతపై తీవ్ర విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. నాసిరకం చీరలు ఇస్తున్నారంటూ మహిళలు

పలు చోట్ల నిరసన వ్యక్తం చేయడంతో పాటు, కొన్నిచోట్ల వాటిని దహనం చేసిన సంఘటనలు కూడా జరిగాయి. ఈ నేపథ్యంలో ఈసారి అలాంటి ఆరోపణలకు తావులేకుండా నాణ్యమైన చేనేత చీరలనే అందించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఎల్లంపల్లి నుంచి మూసీకి గోదావరి నీళ్లు

మొదటి పేజీ తరువాయి

కడుపుల విషయం పెట్టుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ పై కోపం ఉంటే తనతో కొట్లాడాలి కానీ అభివృద్ధికి అడ్డు పడొద్దని సూచించారు రేవంత్. సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ హైదరాబాద్ కు తాగునీళ్లు అందించాలని ఎందుకు ప్రయత్నించలేదు. మూసీ పరిసర ప్రాంతాలన్నీ కలుషితం అయ్యాయి. ఎవరు అడ్డం పడ్డా ఈ ప్రాజెక్టు విషయంలో ముందుకెళ్తాం. రూ. 360 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలు ఉస్మాన్ సాగర్ కు తరలిస్తాం. హరీశ్ రాకు తాటిచెట్టులా పెరిగినా మెదడులో గుజ్జు లేదు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలు తీసుకురావడం లేదు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచే హైదరాబాద్ కు నీటిని తరలిస్తాం. మూసీని ప్రక్షాళన చేస్తాం. త్వరలో మహారాష్ట్ర సీఎంతో మాట్లాడుతా..తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణంపై చర్చిస్తాం. తుమ్మిడి హట్టి దగ్గర 150 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు కట్టి తీరుతా. చేవేళ్ల,రంగారెడ్డి,వికారాబాద్ కు సాగునీరందిస్తా. హైదరాబాద్ అంటే గొప్ప పేరున్న నగరం. గోదావరి జలాలను మూసీలో సమ్మేళనం చేస్తున్నాం. 1908లో సిటీని వరదలు ముంచెత్తాయి. వరదలను ఆపడానికి ఆనాడు జంట జలాశయలాలను కట్టారు. సిటీ దాహం తీరుతుందంటే.. నాడు నిజాం ముందు చూపే. నేడు హైదరాబాద్ లో కోటికిపైగా జనాభా ఉంది. జనాభా పెరుగుతున్న ప్రతీసారి తాగునీటి సమస్య వస్తోంది. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా,మంజీరా జలాలను సిటీకి తీసుకొచ్చింది. వైఎస్సార్ హయాంలో 2002లో శ్రీపాద ఎల్లంపల్లి నుంచి కృష్ణా జలాలను హైదరాబాద్ కు తీసుకొచ్చారు. నగరానికి మంచి నీళ్లు ఇవ్వాలన్న ఆలోచన చేసింది నిజాం తర్వాత కాంగ్రెస్సే. పీజేఆర్ పోరాటంతోనే హైదరాబాద్ కు మంజీరా నీళ్లు వచ్చాయి. హైదరాబాద్ దాహం తీర్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే. నల్గొండ ప్రజల కోరిక మేరకే మూసీ ప్రక్షాళన చేపడుతున్నాం. ఈ ప్రాజెక్టుతో మూసీ, నల్గొండ ఫ్లోరైడ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**హైదరాబాద్ దాహార్తి తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదే**

హైదరాబాద్ మహానగర దాహార్తిని తీర్చేలా ప్రాజెక్టులు చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. 1965లో మంజీరా నీటిని కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చింది. 2002లో అప్పటి ప్రభుత్వం కృష్ణా జలాలను తీసుకొచ్చేందుకు ప్రయత్నించింది. ఆ తరువాత కృష్ణా మూడు దశలు, ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలు తీసుకొచ్చిందీ కాంగ్రెస్ ప్రభుత్వాలే. గత ప్రభుత్వం పదేళ్లలో నగరానికి తాగునీరు తీసుకొచ్చే ప్రయత్నమే చేయలేదు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ మూసీని ప్రక్షాళించాలన్న ఆలోచన ఎందుకు చేయలేదు? మూసీపై ఎలివేటెడ్ కారిడార్ కట్టాలనే ప్రయత్నం ఎందుకు చేయలేదు? హైదరాబాద్‌కు గోదావరి జలాలను తరలించే ప్రాజెక్టును గత ఏడాదే చేపట్టాలని ప్రయత్నించినా కొందరు కుట్రలు, కుతంత్రాలు చేశారు. వాటిని అధిగమించి ముందుకు వెళ్తున్నాం.

**ఫొటోలు దిగి ప్రజల్ని మభ్యపెట్టారు**

కాంగ్రెస్ చేసిన పనులతోనే ఎల్లంపల్లి నుంచి గోదావరి జలాలు 2016లో నగరానికి వచ్చాయి. అప్పటి పురపాలకశాఖ మంత్రి శామీర్‌పేట వద్ద గోదావరి జలాలు నెత్తిమీద చల్లుకుని ఫొటోలు దిగి... ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక పదేళ్లలో కృష్ణా, గోదావరి నుంచి నీటిని తరలించాలనే ఆలోచనే చేయలేదు.

**గేట్‌వే ఆఫ్ హైదరాబాద్ నిర్మాణానికి ప్రణాళికలు...**

రాజకీయంగా కోపం ఉంటే రాజకీయంగానే కొట్లాడాలి. అభివృద్ధిని అడ్డుకోవద్దు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకునేందుకే మహేందర్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్ లాంటివారు భాగస్వాములయ్యారు. గేట్‌వే ఆఫ్ ముంబయి, గేట్‌వే ఆఫ్ దిల్లీ తరహాలో గేట్‌వే ఆఫ్ హైదరాబాద్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రపంచస్థాయిలో పోటీపడేలా నగరాన్ని తీర్చిదిద్దుతాం..

**మూసీని ప్రక్షాళన చేస్తాం...**

నల్గొండ జిల్లాలో పర్యటించినపుడు మూసీ జలాలు విషతుల్యంగా మారిన అంశాన్ని ప్రజలు నా దృష్టికి తెచ్చారు. ఇబ్రహీంపట్నం, భువనగిరి, మునుగోడు నియోజకవర్గాల ప్రజలు మూసీ జలాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషతుల్యమైన నీటిని తాగి పశువుల ప్రాణాలు పోతున్నాయి. ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. పిల్లలు అంగవైకల్యంతో పుట్టే పరిస్థితి వచ్చింది. మూసీని ప్రక్షాళన చేసి పునరుజ్జీవం చేయాలన్నది మా సంకల్పం. ఆ దిశగా ముందుకువెళుతున్నాం.

**'ఎల్లంపల్లి'ని కట్టింది కాంగ్రెస్సే...**

గోదావరి ఫేజ్ 2, 3లకు ఇస్తున్నది కాళేశ్వరం నీరే కదా? అని కొందరు అంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల కోసం. అది కుప్పకూలిపోయింది. కాళేశ్వరం కాస్తా కూలేశ్వరం అయింది. శ్రీపాదరావు ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే ఎల్లంపల్లే మూలమని గుర్తించాలి. మల్లన్నసాగర్... 2008-09లో నాటి సీఎం వైఎస్ పనులు చేపట్టిన ప్రాజెక్టు కాదా? తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు కట్టి చేవెళ్ల వరకు నీటిని తీసుకెళ్లాలని చేపట్టిన ప్రాజెక్టును కాసుల కక్కుర్తి కోసం మేడిగడ్డకు తీసుకెళ్లారు. చేవెళ్ల చివరి ఆయకట్టు తొలగించి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేసింది భారత రాష్ట్ర సమితి కాదా? అప్పుడు మంత్రులుగా ఉండి ఇప్పుడు ఆ పార్టీలో ఉన్నవారు దీనికి సమాధానం చెప్పాలి.

గోదావరి జలాల తరలింపులో నష్టపోయేవారుంటే ఆదుకుంటాం. 16 టీఎంసీల నీటిని హైదరాబాద్ తాగునీటికి వినియోగిస్తూ, దారిలో చెరువులు నింపుతూ మూసీ పునరుజ్జీవానికి ఉపయోగిస్తాం.

హైదరాబాద్ నగరంలోని మురుగు, పరిశ్రమల కాలుష్యం మూసీలో కలవకుండా ఎస్టీపీలు నిర్మిస్తున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం, జి.వివేక్, మండలిలో చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, రామ్మోహన్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, గాంధీ, మహ్మద్ మాజిద్ హుస్సేన్, ఎమ్మెల్సీలు, జలమండలి ఎండీ కె.అశోక్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అందరం కలిసికట్టుగా పని చేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలి

మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ విషయంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి న్యాయం చేకూరుస్తామని ఆయన అన్నారు. 42 శాతం రిజర్వేషన్ బిల్లును బీజేపీ రాష్ట్రపతి వద్ద నిలిపివేసిందని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర దాగి ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## తెలంగాణ బీజేపీ రాష్ట్ర కమిటీ ప్రకటన

- మొదటి పేజి తరువాయి

తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లను ప్రధాన కార్యదర్శులుగా నియమించింది బీజేపీ

మహిళా మోర్చ అధ్యక్షురాలిగా మేకల శిల్పా రెడ్డి, యువ మోర్చ అధ్యక్షురాలిగా గణేశ్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బస్వాపురం లక్ష్మీనర్సింహా, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నేనావత్ రవి నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ జగన్మోహన్ సింగ్ ను నియమించింది బీజేపీ.

## 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

పనులు 100 రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమం త్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించా రు.

ఈసందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆల యాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రపంచంలో అతి పెద్ద గిరిజన పండుగకు సంబంధించి నిర్మాణాలు పూర్తిగా సహజ సిద్ధమైన రాతి కట్టడాలతో చారిత్రాత్మకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తు లకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు అన్నీ సక్రమంగా ఉండాలని చెప్పారు. భవిష్యత్‌అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ప్రాంతాల వారిగా చెక్ డ్యామ్లని ర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో మేడారం ప్రాంతానికి వచ్చి క్షేత్రస్థాయి. పరిశీలన చేస్తానని పేర్కొన్నారు. దీనితో పాటు బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన ముఖ్య మంత్రి పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ట్రంప్ అవకాశ వాద స్వభావం కలిగిన వ్యక్తి..

మొదటి పేజీ తరువాయి

ఆయన సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నానని మోదీ స్పందించడం పై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ కొత్త స్వరాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అయితే ట్రంప్ చేసిన అవమానాలను అంత తేలికగా మరిచి పోలేమని అన్నారు. ప్రధాని త్వరగానే స్పందించి నప్పటికీ ఇరు ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు చేయాల్సిన మరమ్మతులు మిగిలే ఉన్నాయని పేర్కొన్నారు. ప్రధాని చాలా వేగంగా స్పందించారు, విదేశాంగ మంత్రి కూడా సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యమనే ప్రాథమిక సంబంధం ప్రాధాన్యతను బలంగా చెప్పారు. అది ఇప్పటికీ అలాగే ఉంది, మనం ఇవ్వాల్సిన ముఖ్య సందేశం కూడా అదే. ఇరు వైపులా ప్రభుత్వాలు, దౌత్యవేత్తలు పరిష్కరించు కోవాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. ట్రంప్ మారిన స్వరాన్ని స్వాగతిస్తున్నా. అయితే భారతీయులు ఎదుర్కొన్న వాస్తవ పరిణామాలు చాలానే ఉన్నాయి. అందువల్ల అంత త్వరగా వారు క్షమించలేరు. ఈ పరిణామాలను అధిగమించాల్సి ఉంటుంది' అని శశి థరూర్ అన్నారు. ట్రంప్ పాదరసం వంటి స్వభావం కలిగిన వ్యక్తి అని శశి థరూర్ అభివర్ణించారు. అధ్యక్షుడు, ఆయన సిబ్బంది చేసిన అవమానాలు చాలానే ఉన్నాయని, ఆయన మాట్లాడిన మాటలు పలువురిని గాయపరిచాయని మండి పడ్డారు. 50 శాతం టారిఫ్ ప్రభావం ఇప్పటికే మన పై పడిందని వ్యాఖ్యానించారు.

# రేపు మధిర నియోజకవర్గంలో

- 09-09-2025 న ఎర్రుపాలెం మండలంలో పలు గ్రామాల్లో పర్యటించనున్న తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఎర్రుపాలెం మండలంలోని 4 కోట్ల రూపాయల తో మంజూరైనటువంటి ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం కలదు..



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య

**షెడ్యూల్**

ఉదయం 10:30 గం,, లకు ఎర్రుపాలెం %ూజ% కాలనీ లో 45 లక్షలు %ూజ% సబ్ ప్లాన్ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం కలదు...

ఉదయం 11:00 గం,, లకు పెద్ద గోపవరం గ్రామంలో 85 లక్షలు %ూజ% సబ్ ప్లాన్ రోడ్ల శంకుస్థాపన%ుడ% అంగన్వాడి కేంద్రం 12 లక్షలు నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమం కలదు..

ఉదయం 11:30 గం,, లకు బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో 40 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం కలదు...

మధ్యాహ్నం 12:00 గం,, లకు బనిగండ్లపాడు గ్రామంలో 175 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్ రోడ్లు శంకుస్థాపన కార్యక్రమం కలదు...

మధ్యాహ్నం 12:30 గం,, ల నుండి 1:30 గం,, వరకు విరామం కలదు..

మధ్యాహ్నం 2:00 గం,, లకు అయ్యవారిగూడెం గ్రామంలో 55 లక్షలు %ూజ% సబ్ ప్లాన్ రోడ్లు, శంకుస్థాపన కార్యక్రమం కలదు...

మధ్యాహ్నం 2:30 గం,, లకు భీమవరం విద్యానగర్ గ్రామంలో జీపీ బిల్డింగ్ 20 లక్షలు శంకుస్థాపన కార్యక్రమం కలదు...

కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, క్లస్టర్ ఇంచార్జ్ లు, వివిధ అనుబంధ సంఘ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పాల్గొనాలని బట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము...వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షులు మండల కమిటీ ఎర్రుపాలెం

# ఏటీసీ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు.

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 08, ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకొని తమ భవిష్యత్తును బలోపాతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాల మరియు ఏటీసీ సెంటర్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ భవన సముదాయాన్ని పరిశీలించారు. ఐటిఐ లను ఆధునీకరించే క్రమంలో ఏటీసీలను ఏర్పాటు చేశామని, వీటిలో శిక్షణ పొందిన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఏటీసీ శిక్షణ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి వివిధ పరిశ్రమం లో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు శిక్షణ కాలంలో కష్టపడి చదివి సంపూర్ణ నైపుణ్యాన్ని పొందాలని, వారికి కావలసిన పుస్తకాలను ఉచితంగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఐటిఐ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు పరికరాలు కల్పించాలని దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ మణుగూరు తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ 11వ ఎన్ సి సి ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్సిసి క్యాంపును సందర్శించారు. ఈరోజు ప్రారంభమైన ఈ ఎన్ సి సి క్యాంపు 17వ తారీఖు వరకు పది రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 700 మందితో ఈ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కమాండెంట్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర, మరియు క్యాంప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవులను కలిసి క్యాంపు వివరాలు, శిక్షణ, శిక్షణానంతరం ఉద్యోగ అవకాశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్యాంపు ప్రదేశంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం మరియు దేశ సేవ వంటి విలువలు పెరుగుతాయన్నారు. జిల్లాలో రథం గుట్ట వంటి సహజ సౌందర్య ప్రదేశాలను ఎన్సిసి అడ్వెంచర్ క్యాంపులకు వినియోగించుకోవచ్చని, దీని ద్వారా జిల్లా పర్యాటక రంగంలో మరింత ప్రాధాన్యతను పొందుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ వెంకటేశ్వరరావు ఐటిఐ సూపర్డెంట్ జ్యోతిరాణి, ఏటీవోలు జీ.వీ కృష్ణారావు, వేణుగోపాల్ మరియు ఏటీసీ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు జే.రాఘవేందర్ గౌడ్, నరేష్,కేపీ ఆధ్వర్యంలో చలో నందిగామ





- మీడియాపై దాడులు, దౌర్జన్యాలు సహించం
- షాద్ నగర్ టిడబ్ల్యూజేఫ్ నాయకుల హెచ్చరిక
- నందిగామ ఆదాబ్ హైదరాబాద్ జర్నలిస్టు సందీప్ ఘటనపై స్పందన
- షాద్ నగర్, కొత్తూరు, నందిగామ జర్నలిస్టుల మద్దతు
- నందిగామ సిఐ ప్రసాద్ ను పెద్దఎత్తున కలుసుకున్న జర్నలిస్టులు
- జర్నలిస్ట్ సందీప్ పై దాడి చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి
- నందిగామ కు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆయా మండలాల జర్నలిస్టులు
- నందిగామలో జర్నలిస్టు సంఘాలకు అతీతంగా స్పందన

సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 8:నందిగామ మండలంలో కొందరి ఆకృత్యాలు పెచ్చుమీరాయని, మీడియాపై దాడులు, దౌర్జన్యాలను ఎంత మాత్రం సహించబోమని షాద్ నగర్ తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో ఇటీవలే ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక జర్నలిస్ట్ సందీప్ పై దాడి జరిపిన సంఘటనలో టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు జే.రాఘవేందర్ గౌడ్, నరేష్ ఆధ్వర్యంలో "చలో నందిగామ" కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యక్రమానికి షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఎండి ఖాజాపాషా కెపి, జిల్లా కమిటీ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, నందిగామ కొత్తూరు జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బాధిత జర్నలిస్టు సందీప్ ను పరామర్శించి, దాడి సంఘటనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నందిగామ పోలీస్ స్టేషన్లో సిఐ ప్రసాద్ కు సమస్యను వివరించారు. జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై ఫిర్యాదులు అందాయని దీనిపై పూర్తి విచారణ చేసి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని సంఘటనకు గల కారణాలను సిఐ ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సందీప్ అతని తల్లిదండ్రులు సీఐ ప్రసాద్ కు అనేక సమస్యలు వివరించారు. కొందరు రాజకీయంగా దాడులు జరుపుతున్నారని కక్ష సాధింపుకు పాల్పడుతున్నారని సీఐ దృష్టికి తెచ్చారు. జర్నలిస్టు సందీప్ ను టార్గెట్ చేసి చంపుతామని బెదిరిస్తున్నారని కొందరు వాట్సఅప్ లో పరోక్షంగా స్టేటస్లు కూడా పెట్టి బెదిరిస్తున్నారని ఈ సందర్భంగా సిఐకు తెలియజేశారు. వచ్చిన సమస్యలను పరిష్కరించి విచారిస్తామని సిఐ ప్రసాద్ హామీ ఇచ్చారు. సిఐ ప్రసాద్ కు సీనియర్ జర్నలిస్టులు కెపి, అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్, స్థానిక జర్నలిస్టులు దారా యాదయ్య, కర్ణప్ప, బాలు, సంతోష్, చంద్రశేఖర్, వెంకట్, హరి, సురేష్, నరసింహ, రమేష్ తదితరులు పలు సమస్యలను వివరించారు. అదేవిధంగా కొత్తూరు జర్నలిస్టులు హరి జీవన్, నూర్, మధుసూదన్ గౌడ్, ఆంజనేయులు, అనిల్ కుమార్, అర్జున్ తదితరులు సందీప్ కుటుంబానికి మద్దతు తెలియజేశారు. సందీప్ పై మూకుమ్మడిగా పదుల సంఖ్యలో దాడికి పాల్పడడం హేయమైన చర్య అని అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని రాజకీయంగా ఎవరు ఒత్తిడి చేసిన పట్టించుకోకుండా నిష్పక్షపాతంగా జర్నలిస్టు సందీప్ ఆయన కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. యూనియన్లకు అతీతంగా తరలివచ్చిన సీనియర్ జర్నలిస్టులు నూర్, అనిల్, హరి జీవన్, అర్జున్, సంతోష్, నిరంజన్ తదితరులకు టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

**నిష్పక్షపాతంగా విచారణ జరపాలి**

నందిగామ ఆదాబ్ హైదరాబాద్ తెలుగు దినపత్రిక రిపోర్టర్ సందీప్ పై జరిగిన దాడిని టిడబ్ల్యూజేఎఫ్ అదేవిధంగా యూనియన్లకు అతీతంగా పలువురు ఖండిస్తున్నారని ఈ ఘటనపై పోలీసు శాఖ నిష్పక్షపాతంగా విచారణ జరపాలని స్థానిక మీడియాతో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఎండి ఖాజాపాషా కేపీ అన్నారు. సందీప్ పై కుట్రపూరితంగా ముకుముడిగా దాడి చేయడం సబబు కాదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి రౌడీయిజం గుండాయిజం దాడులు సరికావని హితవు పలికారు. ఏదైనా సమస్య ఉంటే ఒకే చోట జీవించేవారు మాట్లాడుకోవాలని భౌతిక దాడులకు పాల్పడడం సబబు కాదని అన్నారు. ఈ ఘటనలో ఎవరి తప్పు ఉన్న పోలీసులు చర్యలు తీసుకోవాలని ఇందులో ఎవరిపై పక్షపాతం అవసరం లేదని నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పోలీసులతో సూచించినట్లు తెలిపారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా ఉండాలని నందిగామలో జరిగిన ఈ సంఘటనలో కొందరు ఉద్దేశపూర్వకంగా రాజకీయ ప్రోత్బలంతో దాడులను ప్రోత్సహించారని విమర్శలు వస్తున్నాయి కాబట్టి దీనిపై ప్రత్యేక విచారణ జరపాలని కోరారు. జర్నలిస్టుల మనోభావాలను వారి స్వేచ్ఛను దెబ్బతీస్తే సహించబోమని హెచ్చరించారు. ఇది వర్గాల మధ్య జరిగిన ఘర్షణ సందర్భంగా వారిని విడిపించడానికి వెళ్లిన సందీప్ పై కక్షపెంచుకొని ఈ దాడులు చేశారని దీనిపై జర్నలిస్టులు నిజనిర్ధారణ చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందా లేదా యాదృచ్ఛికంగా జరిగిందా పోలీసుల విచారణలో తేల్చాలని డిమాండ్ చేశారు. సందీప్ పై మూకుమ్మడి దాడిని మాత్రం టి డబ్ల్యూ పూర్తిస్థాయిగా ఖండిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో షాద్ నగర్ ఫెడరేషన్ నాయకులు కె. వెంకన్న బాబు, బైరమోని మహేష్, దిర్శనం శంకర్ జగన్, బాలు, నందిగామ, కొత్తూరు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు..

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 08, తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19, 20, 21, వ తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పో - 2025 పోస్టర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజ్ ఐపిఎస్ గారు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ తో పాటు కొత్తగూడెం అధ్యక్షులు ముత్యాల రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ రంగం ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువత ఈ రంగంలో మంచి అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. ఈ తరహా ఎక్స్పోలు ఫోటోగ్రఫీ రంగంలో ఉన్న సరికొత్త పరికరాలు, ఆధునిక సాఫ్ట్వేర్లు, డిజిటల్ టెక్నాలజీలను ప్రజలకు పరిచయం చేస్తాయని తెలిపారు. అలాగే సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడానికి ఇవి ఒక వేదికగా ఉపయోగపడతాయని అన్నారు.

అనంతరం జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, సెప్టెంబర్ 19 నుండి 21వ తేదీ వరకు హైదరాబాద్ నగరంలోని నార్సింగ్ వద్ద ఓం కన్వెన్షన్ హాల్లో ఈ ఎక్స్పోను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో అంతర్జాతీయ స్థాయి కంపెనీలు, దేశీయ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆధునిక కెమెరాలు, లెన్సులు, డ్రోన్లు, ప్రింటింగ్ పరికరాలు, లైటింగ్ సిస్టమ్స్, ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్వేర్లు, స్టూడియో సెటప్ మోడల్స్ను ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఫోటోగ్రఫీ రంగానిక చెందిన యువ ఫోటోగ్రాఫర్లు, ప్రొఫెషనల్ ఫోటో స్టూడియోలు, ఆసక్తిగల యువత ఈ ఎక్స్పోలో పాల్గొని ప్రయోజనం పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మండల ప్రధాన కార్యదర్శి తెలంగాణ శంకర్, కోశాధికారి గాయత్రి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ ,రవి, జాఫర్ ,శ్రీను, ప్రేమీసాయి,హరి, రవి, పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న గౌడ్ అన్నను తోటి గౌడ్ అన్నలు కాపాడారు

సి కె న్యూస్ రిపోర్టర్ షేక్ అజీజ్ : సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలో కల్లు గీసేందుకు కొండూరి చంద్రయ్య తాటి చెట్టెక్కారు. కిందికి దిగుతుండగా.. ప్రమాదవశాత్తు మోకు జారి తలకిందులయ్యారు. అరగంటపాటు నరకయాతన అనుభవించడు. ఇది గమనించిన తోటి గీత కార్మికులు చంద్రయ్యను కాపాడారు..

# ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



పలమనేరు, సెప్టెంబర్ 8, సి కె న్యూస్. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గురుపూజోత్సవం సందర్భంగా ఎంపికై, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, చిత్తూరు మరియు పూతలపట్టు ఏంఎల్ఏలు గురజాల జగన్ మోహన్, మురళీ మోహన్ తదితర ముఖ్యుల సమక్షంలో అవార్డు, జ్ఞాపిక ప్రశంసా పత్రం అందుకొన్న ఉపాద్యాయురాలు రమ.

**వివరాలు.....**

గంగవరం మండలం జి ఎల్ ఎస్ ఫారం జడ్పీ హైస్కూల్ లో, గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ... మొన్న టీచర్స్ డే రోజు, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన ఆర్. రమ ను, సోమవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయశేఖర్ ఆద్వర్యంలో, సన్మాన కార్యక్రమం నిర్వహించి, తోటి ఉపాధ్యాయులు రమా మేడం విద్యార్థులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో, ఉపాద్యాయులు పట్టాభి,సురేష్, సంగీత సిద్ధమ్మ,సుగుణమ్మ,లక్ష్మీ కళావతి,ప్రమీల,మోక్ష తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ మండల స్థాయి కళా ఉత్సవం , పాఠశాల విద్యార్థుల చెస్ పోటీలు .

సీకే న్యూస్ సెప్టెంబర్ 8 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:ధర్మసాగర్ మండల స్థాయి కళా ఉత్సవం 9 సెప్టెంబర్ మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని టీచింగ్ లెర్నింగ్ సెంటర్ భవనంలో ఉదయం 9:30 గంటల నుండి నిర్వహించబడును. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ,ప్రభుత్వ రెసిడెన్షియల్, కస్తూరిబా గాంధీ విద్యాలయం, ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 9 నుండి 12వ తరగతి విద్యార్థులు ఈ కళా ఉత్సవంలో పాల్గొనుటకు అర్హులు అని ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ తెలియజేశారు. మ్యూజిక్ సోలో, గ్రూప్ ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ సోలో, గ్రూప్ నృత్యం సోలో గ్రూప్ ,విజువల్ ఆర్ట్స్ సోలో గ్రూప్, కథలు చెప్పడం సాంప్రదాయక కథలు చెప్పడం అను అంశాలలో పోటీలను నిర్వహించి ,ఉత్తమమైన వాటిని జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని డాక్టర్ రామ్ధన్ తెలియజేశారు. అలాగే ధర్మసాగర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు



చదరంగం పోటీలు ఇదే ప్రాంగణంలోని సెమినార్ హాల్లో నిర్వహిస్తారని చెస్ పోటీల నిర్వహణ బాధ్యులు, అయితా శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన సన్నాహక సమావేశంలో డాక్టర్ రామ్ధన్ పాల్గొని ఈ విషయాలు తెలియజేశారు.

# దేశ అభివృద్ధికి శాస్త్రవేత్తలు అవసరం.

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), సెప్టెంబర్ 08,** దేశ అభివృద్ధి కి, ప్రజల భవిష్యత్ పురోగతికి శాస్త్రవేత్తలు అవసరం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ కరకగూడెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల సమగ్ర పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ,మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు.

కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అవ్వాలని తమ అభిలాషను తెలియజేయగా, కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత లక్ష్యసాధనతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడే దిశగా చదువుకోవడం, పరిశోధనలు చేయడం అత్యంత ముఖ్యమని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపే ఆవిష్కరణలు, పరిశోధనలు చేయగలిగే శాస్త్రవేత్తలు దేశానికి ఎంతో అవసరమని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

తరువాత కలెక్టర్ డైనింగ్ హాల్ పరిశీలించి అక్కడ దోమలు, ఈగలు లోపలికి ప్రవేశించకుండా మెష్ ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే కూరగాయలు, పెరుగు తదితర పదార్థాలు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ ఏర్పాటు చేయాలన్న సిబ్బంది అభ్యర్థనపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం తీసుకుంటూ చదువు కొనసాగించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

కలెక్టర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన బ్రాండ్‌గా గుర్తింపు పొందాయని, ఆ ప్రతిష్టను నిలబెట్టే విధంగా అధికారులు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందించాల్సిందిగా ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి అవసరమైన క్రీడా సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

కలెక్టర్ పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయాలు, ఉన్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ భాస్కరాచారి, ఉపాధ్యాయులు నయనాదేవి, చంచల్, అనిత, స్టాఫ్ నర్స్ రాధిక మరియు సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బందికి మొదలైన ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 08,**సోమవారం నుండి వారం రోజులపాటు జరుగనున్న యస్%డ%పిసి సెక్యూరిటీ సిబ్బంది 36 వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ మరియు ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవం యస్, పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సి.హెచ్. లక్ష్మి నారాయణ, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్,పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని,తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని తెలిపారు. అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద సెక్యూరిటీ సిబ్బంది ఉంటారని, ఎవరైనా ఉద్యోగులు ప్రమాదానికి గురైనపుడు కాని, ఆకస్మిక వ్యాధులకు గురైనపుడు కాని, అతన్ని ఆసుపత్రికి తరలించేలోపు అతనికి ప్రథమ చికిత్సను అందించి అతని ప్రాణాలు కాపాడవచ్చునని, ఎక్కడైనా అగ్ని ప్రమాదము సంభవించినపుడు ఇక్కడ నేర్చుకున్న శిక్షణ ద్వారా దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని, వాటిని ఆర్పివేయాలని, ఈ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాల ద్వారా సేవ చేస్తూ, మరియు యస్%డ%పిసి విభాగము ప్రతిష్ఠను ఇనుమడింప జేసేలా విధులు నిర్వర్తించాలని, సమాజములో ఎవరికైనా ప్రథమ చికిత్స అవసరమైనపుడు వారికి కూడా సేవలనందించి సమాజములో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది అందరూ ప్రతి రోజు శారీరక వ్యాయామం చేస్తూ, మంచి ఆహారపు అలవాట్లు కలిగి, దుర్వ్యసనాలకు దూరంగా ఉంటూ అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని కోరారు. శిక్షణా కాలంలో నేర్చుకున్న దాని ద్వారా మన నడవడిక, విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీ కృతమవుతుందని కావున, ఈ శిక్షణ ద్వారా మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీ తో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు పరిరక్షించాలని, సమాజాభివృద్ధి కై సెక్యూరిటీ సిబ్బంది అంతా పాటు పడాలని పేర్కొన్నారు.

ట్రైనింగ్ అధికారి యం.డి జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ లోని అన్ని అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరుగుతుంది అని, ఇందుకోసం మెయిల్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్ సిబ్బంది తెలంగాణ ప్రభుత్వ అగ్ని మాపక కేంద్ర సిబ్బంది సేవలను వినియోగించు కోవడం జరుగుతుందని,మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త సిలబస్ చేర్చి బోధించడం జరుగుతుందని తెలిపారు.డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్ వందనసమర్పణ గావించారు. ఈ కార్యక్రమములో కార్పోరేట్ జమేదార్లు, ఇన్ స్ట్రక్టర్లు, ట్రైనింగ్ సిబ్బంది అన్ని ఏరియాల నుండి వచ్చిన సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేద కుటుంబానికి అందుతున్న కాంగ్రెస్ సంక్షేమ పథకాలు...

### పెబ్బేరు మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి





**పెబ్బేరు సెప్టెంబర్08 (సి కే న్యూస్)** పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభాలు నిర్వహించారు.మొదటిగా కంచిరావుపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు.తండాలోని ఆలయ నిర్మాణానికి ఆయన తన సొంత నిధులు రూ. 2లక్షలను విరాళంగా అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తండాకు బీటి రోడ్డు నిర్మాణం గ్రామపంచాయతీ భవన నిర్మాణ.ం ఆలయ నిర్మాణంతోపాటు ప్రభుత్వ పథకాల భాగంగా రేషన్ కార్డులు రేషన్ బియ్యం ఇందిరమ్మ ఇండ్ల లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టేమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం పెబ్బేరు మండల కేంద్రంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ. 45 లక్షల ఖర్చుతో తరగతి గదుల బలోపేతంతో పాటు డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు.అనంతరం పెబ్బేరు మండల పరిషత్ ఆవరణలో ప్లాస్టిక్ వేస్టేజ్ వేరియేషన్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు.నియోజకవర్గంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ లను నిర్మించిన 5మంది భవన నిర్మాణ కార్మికుల దంపతులకు శాలువాలతో సన్మానించి నూతన వస్త్రాలను అందజేసి సత్కరించారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.వనపర్తి నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం 650 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.పాత సూగూరు గ్రామంలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించి ఉన్నత పాఠశాలను సందర్శించారు.పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కొత్త సూగూరు గ్రామంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారు.అనంతరం పెంచికలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గంలో నేటికీ 1759 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.విద్య వైద్యంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రేషన్ బియ్యం లాంటి పథకాలు రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అందుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధిని ఇంతకింత పెరిగేలా చేసుకోవాలని ఆయన నాయకులకు కార్యకర్తలకు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి హౌసింగ్ డిఇ విటోబా,పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు,నాయకులు రంజిత్ కుమార్,సురేందర్ గౌడ్,దయాకర్ రెడ్డి,శ్రీ రంగాపురం మండల నాయకులు శ్రీహరి రాజు,వెంకటరమణ,వెంకటేష్ సాగర్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ ఎంపీపీలు, పట్టణ మాజీ కౌన్సిలర్,అధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్యదర్శి క్రాంతిని వెంటనే తొలగించాలి.


- ఆయన వచ్చిన నాటి నుండి గ్రామ అభివృద్ధి కుంటూ పడ్డాది.
- గ్రామ ప్రజలు నాయకులు కలిసి కలెక్టర్కు వినతిపత్రం అందజేసినారు.
- గ్రామ నాయకులు గాజుల యాదగిరి, ఆకుల వెంకటేశం,ఏర్పుల వెంకటేశం, కాడిగళ్ల రామనర్సు, కాడిగళ్ల రవి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 8.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేముల కొండ గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ క్రాంతి ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని, జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేసినారు.

మీడియా ద్వారా గ్రామ ప్రజలు నాయకులు మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ మోరీలు క్లీన్ శుభ్రంగా చేపిస్తలేరు, గ్రామంలో ఎవరైనా చనిపోతే డెత్ సర్టిఫికెట్ రెండు మూడు నెలలకు లేటుగా ఇస్తున్నారు, , ఎవరైనా ధ్రువీకరణ ఇవ్వమంటే ఇల్లు ఉన్నా కానీ మీకు ఇల్లు లేదు నేను రాసి ఇవ్వను అని పంపిస్తున్నారు. గత 25 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ సిబ్బందిగా పనిచేస్తున్న కాడిగల రాములమ్మ భర్త పెంటయ్య ఇటీవల మరణించినారు.

డెత్ సర్టిఫికెట్ ఇవ్వమంటే రెండు నెలల తర్వాత ఇచ్చినారు డెత్ సర్టిఫికెట్ లేటుగా ఇవ్వటం వలన రాములమ్మ కుటుంబం తీసుకున్న బ్యాంకు లోను మాఫీ కాలేదు, ఆర్థికంగా నష్టపోయినది. గ్రామంలో వీధిలైట్లు అత్యవసరము ఉన్న చోట ఏర్పాటు చేస్తే లేరు , గ్రామంలో చెత్త కోసం ఏర్పాటుచేసిన ట్రాక్టరు ఒక వారంలో రెండు రోజులు మాత్రమే చెత్త కోసం గ్రామంలో తిరుగుతుంది, గ్రామంలో అపరిశుభ్రత ఎక్కువ కావడం వలన గ్రామంలో ఈగలు వ్యాపించి జ్వరాలు వచ్చి ప్రజలు బాధపడుతున్నారు, డాక్టర్లు చెప్పిన పారిశుధ్యం లో సమన్వయం పాటిస్త లేరు, గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు మరియు నాయకులు చెప్పిన వినడం లేదు, డ్యూటీకి టైం పాటిస్తలేరు . పైవిషయం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేసినాము, గ్రామ అభివృద్ధికి పాటుపడే గ్రామపంచాయతీ కార్యదర్శి మాకు కావాలి,

జిల్లా కలెక్టర్ ను, ఎమ్మార్వో ను, ఎం డి ఓ ను, డిపిఎల్ఓ ను,పై అధికారులను మీడియా ద్వారా కోరుతున్నామని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా కలెక్టర్ వినతి పత్రం లో 100 మంది వరకు సంతకాలు పెట్టి ఇవ్వడం జరిగింది అని కోరినారు.



## జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి వనమా.

33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ల జిల్లా ప్రెస్ క్లబ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 08,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును పాత పాల్వంచ వారి నివాసంలో జిల్లా ప్రెస్ క్లబ్ స్టాఫ్ రిపోర్టర్ల బృందం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లాస్టాఫ్ రిపోర్టర్ల తో కూడిన బ్రోచర్‌ను వనమా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తున్నా 33 మంది మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ స్టాఫ్ రిపోర్టర్లు మన వార్త జె పల్గుణ,, నవశకం సతీష్ మన ప్రజా పక్షం అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 08,**
తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19, 20, 21, వ తేదీలలో హైదరాబాద్ లో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్పో – 2025 పోస్టర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఐడిఓసి కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వనచర్ల రామకృష్ణ తో పాటు ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ, ఫోటోగ్రఫీ రంగం ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువత ఈ రంగంలో మంచి అవకాశాలను పొందగలరని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఐ టూల్స్ వలన ఫోటో గ్రఫీ రంగంలో కూడా మార్పులు వచ్చాయని దీనికి అనుగుణంగా ఫోటో గ్రాఫర్ లు మెలుకువలు నేర్చుకోవాలని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ నుంచి డ్రోన్ టెక్నలిజీ పై నేర్చుకోవాలని ఎవరికైనా ఉత్సాహం ఉంటే ప్రభుత్వం తరపున ట్రైనింగ్ ఒప్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అదే విధంగా ఫోటో గ్రాఫర్ లకు అవసరమైన వర్క్‌షాప్ లు నిర్వహించాలను కుంటే ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షులు జిల్లపెల్లి నాగరాజు, కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి తెలంగాణ శంకర్, కోశాధికారి గాయత్రి ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ వలీ, నామా నరేష్, హరి నారాయణ , రవికుమార్, కార్తీక్, స్థానిక ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

## నారాయణగిరి గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం.

- రూ.14 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఎస్సి కాలనీ ప్రజలు





**సి కే న్యూస్ సెప్టెంబర్ 8 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక నారాయణగిరి గ్రామంలో అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యుడు వల్లపురెడ్డి రాం రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సి కాలనీలో సుమారు రూపాయలు 14 లక్షల తోనూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దుస్స రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ లు పుట్ట కుమార్, మడికంటి వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పింగిలి బాపురెడ్డి, బాషబోయిన రాజు, వక్కల వెంకట నారాయణ, గంటే కృష్ణ, నాయకులు వల్లపురెడ్డి సందీప్ రెడ్డి, వక్కల కరుణాకర్, గంటే లింగమూర్తి, సుధాకర్, వక్కల వీరన్న ,వక్కల సుధాకర్,వక్కల రాము, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కార్యదర్శి సాబీర్ పాష

- 33 మంది స్టాఫ్ రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కార్యదర్శి
- షాబీర్ పాషను ఘనంగా సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 08,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రెస్ క్లబ్ స్టాఫ్ రిపోర్టర్లు సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న జిల్లా ప్రెస్ క్లబ్. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కు చెందిన 33 మంది జిల్లా స్టాఫ్ రిపోర్ట్స్ బ్రోచర్‌ను సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాష ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్యగా వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ సమాజం పట్ల అంకితభావం కలిగిన మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శిగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా జర్నలిస్టులందరూ ఘనంగా సాబీర్ పాషను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్, నవతరం గౌనెల సతీష్ కుమార్, మన వార్త పల్గన్ మన ప్రజాపక్షం అపర్ణ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ సహకార సంఘాలను తనిఖీ చేసిన వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర వ్యవసాయ అధికారి ఎస్ మానస

**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:**సోమవారం రోజున మధిర సహాయ







వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర మరియు మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస చింతకాని మండలంలోని చింతకాని మరియు నాగులవంచ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలను తనిఖీ చేయడం జరిగింది గోదాములో ఉన్న ఎరువులు స్టాక్ రిజిస్టర్లు బిల్లు బుక్కులు స్టాక్ బోర్డులు మరియు పీవోష్ మిషన్ లో ఉన్న స్టాకును పరిశీలించడం జరిగింది. అనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ్ చంద్ర మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని తెలిపినారు రైతులు ప్రస్తుతం పంటలకు సరిపడా మోతాదు మాత్రమే యూరియా వాడుకోవాలని, మరియు యూరియా దొరకదని అపోహలో పెంచుకొని ఉపయోగించకుండా ఇళ్లల్లో దాచిపెట్టుకో రాదని సూచించారు దీని వలన ప్రస్తుతం అవసరం ఉన్న రైతులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంటుందని తెలిపినారు అవసరానికి మించి యూరియా కట్టలను తీసుకొని ఇళ్లలో నిలువ పెట్టరాదని కోరినారు సరిపడా యూరియా వస్తుందని తెలిపినారు మరియు నానో యూరియా కలుగు ఉపయోగాలను గురించి రైతులకు వివరించడం జరిగింది.

# శెట్టిపల్లి పాండురంగారావుకు నివాళు లర్పించిన బి ఆర్ఎస్ నాయకులు



**సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:**చింతకాని మండలం చిన్న మండవ %దీ=హా% నాయకులు శెట్టిపల్లి పాండు రంగారావు మరణించడం తో వారి భౌతికకాయానికి చింతకాని,చిన్నమండవ %దీ=హా% నాయకులతో కలసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పోడు సాగుదారుల పై దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పండి.

- పంటలను ధ్వంసం చేసే చర్యలకు మానుకోవాలి.
- పోడు వ్యవసాయం గిరిజనుల హక్కు..మళ్ళీ దుంపలు తినే స్థితికి తీసుకురాకండి.
- సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పోడు పట్టాలు ఇవ్వాల్సిందే.
- వలస ఆదివాసీల జిల్లా పౌరులుగా గుర్తించి ధ్రువపత్రాలు అందించాలి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- బికెఎంయు, సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం.
- వేలాదిగా తరలివచ్చిన పోడురైతులు, వ్యవసాయ కార్మికులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 08,**అనాదిగా పోడు సాగుచేసుకొని బుక్కెడన్నం తింటున్న గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారుల పై అటవీ శాఖ అధికారులు జరుపుతున్న దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పి, పేదలు స్వేచ్ఛగా సాగుచేసుకొనే వెసులుబాటు కల్పించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. వ్యవసాయ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కులధృవీకరణ పాత్రలు అందించాలని డిమాండ్ చేస్తూ బికెఎంయు రాష్ట్ర శాఖ పిలుపులోభాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా పోడు సాగుదారులు, వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో పేదలు పోడుసాగు చేసుకొని పట్టెడు మెతుకులు తింటున్నారని, వీరి భూములు లాక్కొని మళ్లి అడవిలో దుంపలు తినే స్థితికి తీసుకురావద్దన్నారు. అనాదిగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి, సాగులో ఉన్న పంటలను ధ్వంసం చేస్తూ, మొక్కలు నాటి బలవంతంగా భూములు లాక్కునే చర్యలు పేదలపై పాలకులు యుద్ధం ప్రకటించినట్లుగా స్పష్టమవుతోందని, ఈ చర్యలు మానుకోవాలన్నారు. పోడు వ్యవసాయం గిరిజనుల హక్కని, ఈ హక్కును లాక్కునే చర్యలు మానుకొని అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందుకున్న పోడురైతుల భూములను సైతం లాక్కుంటూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గిరి చేస్తున్నారని, ఈ విధానం సరైందికాదన్నారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు రూ.700ల కూలి చెల్లించాలని, సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, ఇండ్లు లేనిపెదాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలనే కార్మికుల డిమాండ్ న్యాయమైదని తక్షణమే వాటి అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి దశాబ్దాలక్రితం ఈ జిల్లాకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలకు ఎస్టీ ధ్రువపత్రాలు మంజూరి చేసి, సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అనంతరం సమస్యల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రేసు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సభ, ధర్నా కార్యక్రమంలో నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఎండి యూసుఫ్, పేరాల శ్రీనివాస్, అనంతనేని సురేష్, జి రామకృష్ణ, సాప్క నాగేశ్వరరావు, సుంకిపాక ధర్మ, విజయ్, కొమరం హన్మంతరావు, బొర్రా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిపిఐ అగ్రనేత సురవరం సంస్మరణ సభ.

**హాజరుకానున్న వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నేతలు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 08,**కొత్తగూడెం : సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి జిల్లా స్థాయి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నాయకులను, ప్రజాప్రతినిధులను సంస్మరణ సభకు ఆహ్వానించామని తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సభకు జిల్లాలోని పార్టీ, ప్రజా సంఘాల నీయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని సాబీర్ కోరారు.

# మత రాజకీయాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి......!



- సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి.
- 11వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి ప్రథమ వర్ధంతి సభ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 08,**దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా పోరాటాలను నిర్మించడమే సీతారాం ఏచూరి కి ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో 11వ వార్డ్ సిపిఐఎం కమిటీ ఆధ్వర్యంలో మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టినట్టిన నాటి నుండి జీఎస్టీ పేరుతో ప్రజల పై భారాలు మోపి ఇప్పుడు వాటిని సవరిస్తున్నాం అనటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాలు లక్షల కోట్ల ధనాన్ని జిఎస్టి రూపంలో ప్రజల రక్తాన్ని పిలిచి వసూలు చేసి అంబానీ అదాని సంస్థలకు దోచిపెట్టారని ఆరోపించారు. అడ్డదారిలో దోచుకుంటూ ప్రజలకు తెలియకుండా మతం మత్తు చల్లి ప్రజలలో మధ్య చీలికలను సృష్టించి రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాట్లు సీతారాం ఏచూరి కీలకంగా వ్యవహరించారని అటువంటి మహానాయకుడు మన మధ్యన లేనప్పటికీ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కేంద్రం బాటలోనే రాష్ట్ర సర్కారు సైతం పయనిస్తూ ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని అన్నారు. రైతులకు యూరియా కూడా సరిగ్గా అందించలేని పాలకులు రైతులను ఎలా ఉద్ధరిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా మాస్ లైన్ కార్యక్రమాన్ని చేపట్టి స్థానిక సమస్య పరిష్కారం కోసం పోరాటాలను నిర్వహిస్తున్నామని పట్టణ వ్యాప్తంగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలను రూపొందిస్తున్నామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సీనియర్ సభ్యులు రౌతు గణపతమ్మ పిలక శివకుమారి పూలమాల వేసి నివాళులు అర్పించగా పట్టణ కార్యదర్శి కుమార్ శాఖ కార్యదర్శి పుణ్యవతి సభ్యులు సావిత్రమ్మ స్వరూప సూరమ్మ వెంకటేశ్వరరావు కుమారి లక్ష్మి సరోజ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా జనరల్ సెక్రటరీగా కొడిత్యాల పద్మా నియామకం

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా జనరల్ సెక్రటరీగా కొడిత్యాల పద్మా నియామకం అయ్యారు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వారికి నియామకం పత్రం అందజేశారు ఈ సందర్భంగా కొడిత్యాల పద్మా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి, మహిళా కాంగ్రెస్ బలోపేతం,కోసం కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన వారికీ ధన్యవాదములు తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ ప్రతి గ్రామంలో బలంగా విస్తరించాల్సిన అవసరాన్ని, మహిళల హక్కులు, సమాజంలో వారి పాత్ర, మరియు



కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి చేర్చడానికి అందరూ చురుకుగా కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మదర్ తెరిసా డిగ్రీ కాలేజీ నందు ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 08,**స్థానిక మదర్ తెరిసా డిగ్రీ కాలేజీ నందు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు, మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య మాత్రమే, మరియు ప్రతికూల పరిస్థితులకు అనుకూలంగా మార్చుకొని ఉన్నత విద్యా ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని. విద్యా , వినయం, విధేయతలు, విద్యార్థి జీవితంలో అతి ముఖ్యమైన అంశాలు అని తెలియజేశారు ,ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరావు కళాశాల డైరెక్టర్ వెంకటరమణ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు

# గ్రామాల పేరు చూపే బోర్డు ఏర్పాటు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 8.** యాదాద్రి భువనగిరి మండలం పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన వడ్డే బోయిన వెంకటేశం శ్రీనివాసు కంచన పెల్లి గ్రామస్తులు ఇటీవల వారి అమ్మగారు వడ్డే బోయిన లచ్చమ్మ మరణించినారు ఆమె పేరుగా జ్ఞాపకార్థం తుక్కాపురం చౌరస్తా దగ్గర గ్రామాల పేరు చూపే బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి కౌన్సిలర్ ఈ నరసింహ బింగి గణేష్ ఎలిమినేటి పాపిరెడ్డి అంజిరెడ్డి పన్నాల జంగారెడ్డి భగవంతు రెడ్డి శ్రీరాములు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.ం

# విఘ్నేశ్వర స్వామి లడ్డును వేలంపాట లో కైవసం చేసుకున్న గంధ మల్ల మల్లమ్మ బాలయ్య.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు ఎనిమిది.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వైయస్సీఏ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ గణేష్ మండపం దగ్గర లడ్డును వేలంపాటలో గంధమల్ల బాలయ్య మల్లమ్మ 30116 రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు. గంధ మల్ల మల్లమ్మ బాలయ్య ఇతను రిటైర్డ్ ఉద్యోగి తెలంగాణ ఉద్యమకారుల పోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వీరిని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అభినందించినారు.

# ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఖరారుకు రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 08,** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం రెండవ సాధారణ ఎన్నికలు ( ఎంపీటీసీ/ జెడ్పిటిసి -2025) నిర్వహణలో భాగంగా, మండల ప్రజా పరిషత్ మరియు జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాల పై అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారాల కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం తయారుచేసిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్లో జాబితాను రాజకీయ పార్టీ నాయకులకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,048 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,045, మహిళలు 3,43,979 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు చేసుకోవడం కోసం ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలని, నోటిఫికేషన్ వెలువడిన తర్వాత కొత్త పేర్లు చేర్పులు ఉండబోవు అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ఓట్లు బదిలీ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన పోలింగ్ కేంద్రాలు యధాతరంగా కొనసాగుతాయని, వాటిలో ఎటువంటి మార్పులు ఉండబోవని ఆయన అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి అనుదీప్, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ , నోముల రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ. రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం.

- సంగం వెంకట పుల్లయ్య.
- మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ భద్రాచలం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 08,** గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయం నందు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, రోజు రోజుకి పర్యావరణం దెబ్బ తింటుందని, అడవులు తగ్గి పోయి, వన్య ప్రాణులు అంతరించి పోతున్నాయని, దీనికి కారణం మనిషి స్వార్ధమే అన్నారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరం పెద్ద మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ నేడు భద్రాచలాన్ని పచ్చని హారంగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రికే సొంతం అని, భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని తన యొక్క సహాయ సహకారాలు గ్రీన్ భద్రాద్రికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, బోగాల శ్రీనివాసరెడ్డి, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీ జి.యస్. శంకర రావు, , కామిశెట్టి కృష్ణార్జునరావు, మువ్వా దమయంతి, కుంచాల రాజారామ్, అడబాల వెంకటేశ్వరరావు, రాసమళ్ళ రాము, ఏ. రామిరెడ్డి, ప్రియాంక, సురేష్, భాస్కర్, మోటార్ వెహికల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి లైసెన్స్ ఉందా

- అభ్యంతర పత్రం ఉందా అని వ్యంగ్యంగా ప్రశ్నించిన పాస్టర్ ని కఠినంగా శిక్షించాలి
- బిజెపి పార్టీ రంగుల శంకర్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ పిఎస్ లో ఫిర్యాదు



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జోహార్ నగర్ మార్వాడి లైన్లో అక్రమంగా చర్చలు నిర్వహిస్తున్న నిర్వాహకులపై కాలనీ వాసులు బజరంగ్ దళ్, హిందూవాహిని,కార్యకర్తలు ,బిజెపి నాయకులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో గతంలో కంప్లైంట్ ఇవ్వడం జరిగినది.ఈ విషయం తెలుసుకున్న మోహన్ రావు కాలనీవాసులు బాలాజీ నగర్ మెయిన్ రోడ్ లాస్ట్ వైన్స్ ఎదురుగా ఉన్న బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్లో అద్దెకు తీసుకొని అక్రమంగా నిర్వహిస్తున్న చర్చి గురించి బజరంగ్దళ్ మరియు హిందూ వాహిని కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది కాలనీ వాసుల తో కలిసి హిందూ బంధువులు అక్కడికి వెళ్లి ఆ అక్రమ చర్చి గురించి ప్రశ్నించడంతో మా చర్చి గురించి పక్కన పెట్టండి అసలు మీ వెంకటేశ్వర స్వామి గుడికి లైసెన్స్ మరియు %చీూజ% ఉందా అని హిందూ దేవాలయాలను మరియు హిందూ దేవుళ్లను అవమానించడం జరిగింది.ఈ విషయంపై ఈరోజు కాలనీ వాసులు బజరంగ్దళ్ హిందూ వాహిని కార్యకర్తలు బిజెపి నాయకులు శ్రీ వెంకటేశ్వర స్వామిని అవమానపరిచిన చర్చి పాస్టర్ పై జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.మతాల మధ్య చిచ్చు పెట్టే ఇలాంటి మతోన్మాద పాస్టర్ల పై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, కుల సంఘాలు, హిందూ సంఘాలు మరియు బిజెపి కార్యకర్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది హిందువులారా ఐక్యం కండి అంటూ డిమాండ్ చేయడం జరిగింది

## అయ్యప్ప మాలధారణతో దొంగతనం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య:**ఈరోజు చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో నలుగురు సభ్యులు అయ్యప్ప మాల వేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఓ మహిళ బంగారు ఆభరణాన్ని మాయ మాటలతో దొంగిలించారువీరు ఉదయం 8 గంటల సమయంలో గ్రామంలో తిరిగినారు .వీరిలో ఒకరు ఆరడుగుల ఎత్తు లావుగా ఉన్నారు కనిపిస్తే పోలీసులు గాని లేదా గ్రామ పెద్దలకు తెలియజేయగలరు. చింతకాని మండల ప్రజల కూడా అప్రమత్తంగా ఉండగలరు.

## మిత్రులకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు


- జర్నలిస్ట్ మిత్రుల మధ్య దిర్శినం శంకర్ జన్మదిన వేడుకలు.!
- అభిమానించి సన్మానించిన సీనియర్ జర్నలిస్ట్ కేపీ.!
- మరిన్ని ప్రత్యేక వార్తలతో దుసుకెళ్లాలి.!



**సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 8:**యువ జర్నలిస్ట్,మిత్రుడు,శ్రేయోభిలాషి,ప్రజా సమస్యలే పోరాటంగా కృషి చేస్తూ ఎల్లవేళలా ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా వార్తలు రాస్తూ,తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్న చట్టం పత్రిక విలేకరి దిర్శినం శంకర్ జన్మదిన వేడుకలు టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా సీనియర్ జర్నలిస్ట్,వార్త పత్రిక నియోజకవర్గం ఇంచార్జి కేపీ(ఖాజా పాషా)సమక్షంలో కేక్ కటింగ్ చేసి జన్మదినం జరుపుకున్నారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ,,,శంకర్ మరిన్ని ప్రత్యేక వార్తలతో దుసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ జన్మదిన వేడుకలలో టిడబ్ల్యూజేఎఫ్. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఎండి ఖాజాపాషా కెపి,తో పాటు జిల్లా కమిటీ నాయకులు లక్కాకుల రమేష్ కుమార్,నరసింహారెడ్డి,అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్,నరేష్,స్థానిక జర్నలిస్టులు దారా యాదయ్య,కర్ణప్ప,బాలు,సంతోష్, చంద్రశేఖర్, వెంకట్,హరి,సురేష్,నరసింహ,రమేష్,కొత్తూరు జర్నలిస్టులు హరి జీవన్,నూర్,మధుసూదన్ గౌడ్,ఆంజనేయులు,అనిల్ కుమార్,అర్జున్ప,ఫెడరేషన్ నాయకులు కె. వెంకన్న బాబు,బైరమోని మహేష్,దిర్శనం శంకర్ జగన్,బాలు(ఎస్బి)నందిగామ,కొత్తూరు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం విజయవంతం

**శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్**



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు బాధ్యతలు చేపట్టిన ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తైన సందర్భంగా,ఈరోజు వారినివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు అధ్యక్షుని బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీని పునర్నిర్మించేందుకు క్రియాశీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ,పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.

అలాగే,రానున్న కాలంలో పార్టీని గ్రామస్థాయిలో.బలపరిచేందుకు బొమ్మ మహేష్ కుమార్ గారు తీసుకుంటున్న చర్యలు మరింత ప్రభావవంతంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సంయుక్త కిసాన్ మోర్చా సదస్సుకి రైతులందరూ హాజరు కావాలి %- (ాఖవీ%) ఖమ్మం జిల్లా కమిటీ



**సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:**చింతకాని మండలం నేరడ గ్రామంలో ఈ రోజు రాత్రి 8:00 జరిగిన సమావేశంలో ఈ నెల 10న జరిగే సంయుక్త కిసాన్ మోర్చా (%ాఖవీ%) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం జరిగే సదస్సుకు రైతు సోదరులందరూ హాజరుకావాలని ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి దూసరి గోపాలరావు చింతకాని మండల రైతు సంఘం అధ్యక్షులు దొబ్బల వెంగళరావు నేరడ గ్రామ శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి గోగుల ఆది మట్టా రవి గున్నుగుంట వెంకన్న ఆమడాల వెంకటేష్ మట్టా నరేష్ వీధిబాబు శంకరరావు పుల్లయ్య గురవయ్య వీరయ్య నాగరాజు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ.... జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**ఆసక్తి గల వారు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 08:**ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో సన్న, చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం, ఇతర పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద స్ప్రేయర్స్ (పవర్, హ్యాండ్, బ్యాటరీ పవర్), రోటావేటర్స్, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, కల్టివేటర్స్, బండ్ ఫార్మర్స్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్స్, గడ్డి కట్టలు కట్టె మెషిన్స్ మొదలైనవి రైతులకు సబ్సిడీపై అందజేయుటకు నిర్ణయించామని అన్నారు.

ఖమ్మం జిల్లాకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ యాంత్రీకరణ క్రింద 4 కోట్ల 37 లక్షల 97 వేల రూపాయలను కేటాయించడం జరిగిందని, లక్షలోపు విలువ గల పరికరాలపై సంబంధిత వ్యవసాయ సహాయ సంచాలకులు పరిధిలో, లక్ష రూపాయల పైబడి విలువ గల పనిముట్ల పై కలెక్టర్ ఆధ్వర్యంలో అనుమతులు ఇవ్వబడతాయని అన్నారు.

ఆసక్తి గల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద లబ్ది కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను, మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు తీసుకున్న డాక్టర్ బుర్ర నరసయ్య గౌడ్ గారికి హార్దిక శుభాకాంక్షలు

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి గౌడ్**



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా పదవి బాధ్యత లు తీసుకున్న డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సార్ గారికి హార్దిక శుభాకాంక్షలు నాతి బిక్షపతి గౌడ్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు

## యూరియా కోసం ఆర్డిఓ ముఖ్య సమావేశం, తాసిల్దార్ కార్యాలయంలో





**సెప్టెంబర్ 08 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల రైతులు యూరియా కోసం తరచుగా ఆందోళనలు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో,నేడు తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ యూరియా కోసం తాసిల్దార్ కార్యాలయం చేగుంట నందు కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూరియా పంపిణీ సాఫీగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ చేగుంట మండలానికి పంపిణీ చేయవలసిన యూరియాలో ఇప్పటికే 400 మెట్రి టన్నుల యూరియా అధికంగా పంపడం జరిగిందని, కానీ ఇక్కడ సరిపోనందున అదనంగా సరఫరా చేయుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. యూరియా పంపిణీ కార్యక్రమం సాఫీగా జరుగుటకు తగు చర్యలు, సూచనలు ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చేగుంట తాసిల్దార్ శ్రీకాంత్, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, చేగుంట ఎస్ హెచ్ ఓ చైతన్య కుమార్ రెడ్డి, ఆర్ ఐ జయభారత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి :మంత్రి తుమ్మల

- వచ్చే జూన్ మాసంలోగా మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలి
- గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దు
- మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతి పై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్- 08:అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలసి మున్నేరు రిటైనింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి, ఖిలా రోప్ వే పనుల పురోగతిపై అధికారులతో మంత్రివర్యులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మున్నేరు వరదల నుండి నగరవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా మున్నేరుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామన్నారు. 690 కోట్ల తో మున్నేరుకు ఇరువైపులా 17 కి.మీ. మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గాను ఇప్పటివరకు 6.4 కి.మీ. మేర పనులు పూర్తయినట్లు తెలిపారు. మిగులు భూ సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇరువైపులా పనులు సమాంతరంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గత వరదల్లో జరిగిన నష్టం మళ్ళీ జరగొద్దని, వచ్చే జూన్ లోపే నిర్మాణం పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అన్నారు.కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. 180 కోట్లతో చేపడుతున్న పనులు ఇప్పటివరకు 53 శాతం పూర్తయినట్లు తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం మార్చి లోపల పూర్తి అవ్వాల్సి ఉండగా, వర్షాల కారణంగా వచ్చే మే నెలాఖరుకు పూర్తి అవనున్నట్లు మంత్రి అన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం ఖమ్మం ఖిలా పై నిర్మిస్తున్న రోప్ వే కు భూ సేకరణ పూర్తయినట్లు మంత్రి తెలిపారు. 29 కోట్లతో చేపడుతున్న రోప్ వే సివిల్ పనులు నెలాఖరుకు ప్రారంభించి, వచ్చే జూలై నాటికి అగ్రిమెంట్ ప్రకారం మొత్తం పూర్తి చేయాలన్నారు.ఖిలా పై చేపట్టాల్సిన పనుల గురించి ప్రణాళిక చేయాలన్నారు. ఖిలా కు రోడ్ కనెక్టివిటీ విస్తరణ కు చర్యలు చేపట్టాలన్నారు. నగరం చుట్టూ జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిపై ధాంసలాపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, మున్నేరు పై బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు. కలకత్తా, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ లో సగ భాగం ప్రాంతాలకు ఖమ్మం గుండానే రాకపోకలు ఉంటాయన్నారు. నగరం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. నగరంలోకి రాకుండానే ఆయా గమ్యస్థానాలకు వెళతారని, నగరంలో ట్రాఫిక్ సమస్య ఉండదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కళాశాల, స్వామి నారాయణ్ స్కూల్ లు త్వరలో అందుబాటులోకి వస్తాయని మంత్రి అన్నారు. ఈ సమీక్ష లో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)సెప్టెంబర్ 8 ,ఇల్లందు పట్టణంలోని ఆంబజార్ లో గల17, 18 వార్డుల నెహ్రూ చౌక్ సెంటర్లో సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే స్వయంగా హాజరై కేక్ కట్ చేశారు. సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, వ్యాపారులు నాపై చూపుతున్న ప్రేమాభిమానాలు నాకు మరింత సేవా తపనను పెంచుతున్నాయన్నారు. ఈ వేడుకలు నా జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే స్వహస్తాలతో 50 మంది పేద మహిళా సోదరీమణులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘం నాయకులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

వేడుకల వేదిక ఆనందోత్సాహాలతో, శుభాకాంక్షలతో కిక్కిరిసిపోయింది. ప్రజల మధ్య ఎల్లప్పుడూ నిలిచి నియోజవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడిగా కోరం కనకయ్యను స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, కోరం సురేందర్, చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మండల రాము, శ్రీహరి హర క్షేత్రం దేవాలయం కమిటీ చైర్మన్ గందె సదానందం, పింగళి నరేష్, సింగరేణి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జుగల్ కిషోర్,ఆర్యవైశ్య సంఘం నాయకులు అర్వపల్లి రాధాకృష్ణ, కందె రమేష్, నరేంద్రుల అను,యెలుగూరి మల్లికార్జున్,తాటిపల్లి సుబ్బారావు, సైఫా రాజశేఖర్, యెలుగూరి మధుబాబు, అయితా శ్రీనివాస్, చందా భద్రం, కుమార్, పుల్లూరు సతీష్, ఆకుల సతీష్, గందే సురేష్, రామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అర్జీలను పరిష్కరించాలి... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 08:ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. తూటికుంట్ల గ్రామ రైతులు అమరావతికి వెళ్ళు రోడ్డు నిర్మాణంలో 61, 64 సర్వే నెంబర్ వద్ద కొత్త బంధం చెక్ డ్యాం వరద నీళ్లు వెళ్ళుటకు ఒక్క కానా మాత్రమే నిర్మిస్తున్నారని, అది సరిపోక మొన్న కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల మీద వెళ్లడం జరిగిందని, మరొక కానతో బ్రిడ్జి నిర్మాణం చేయాలని దరఖాస్తు చేసుకోగా పిడి ఎన్.హెచ్.ఏ.ఐ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం బుర్హాన్ పురంకు చెందిన యనమందల కృష్ణ బాబు, తన కుమారుడు యనమందల వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రం కోసం మరణించారని, అమరుల కుటుంబాలకు ప్రకటించిన ప్రభుత్వ ఉద్యోగం తమ కోడలికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ హారిక, తనకు ఎస్సి గురుకుల పాఠశాలలో 8వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్సి గురుకులాల జోనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఎం. సుశీల, తనకు సొంత ఇల్లు లేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందిగా అమలు...

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు
- స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ -08:స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో పకడ్బందిగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యా శాఖ, సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకులాల్లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనీమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్, ఇయర్స్ స్పెషలిస్ట్, డర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ ఏ.ఎన్.సి. చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, వైద్య, ఆరోగ్య శాఖ వివిధ విభాగాల అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో బైక్ దొంగల ముఠా అరెస్ట్

- టెక్నికల్ ఆధారాలతో కేసు ఛేదన .4 బైక్‌లు, 2 లక్షలు స్వాధీనం
- నిందితులు రిమాండ్‌కు తరలింపు
- సిఐ విజయ్ కుమార్ వెల్లడి...

సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 8:ఇళ్ల ముందు పార్క్ చేసిన బైక్‌లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను షాద్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూలై 11వ తేదీ ఉదయం ఇందిరానగర్ కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు తన గ్లామర్ బైక్ (%ూా-36-్గ%-4694) ను ఇంటి ముందు పార్క్ చేసి, కొద్ది గంటల తర్వాత చూసేసరికి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు టెక్నికల్ ఆధారాలతో దర్యాప్తు కొనసాగించారు.సెప్టెంబర్ 11న పోలీసులు మోద్కుపల్లి శివ (23), బ్యాగరి రామచందర్ (28) లను అరెస్టు చేశారు. విచారణలో నిందితులు షాద్‌నగర్ పరిధిలో ఇండ్ల ముందు తాళాలు వేసిన బైక్‌లను గమనించి, ఎవరూ లేని సమయంలో హ్యాండిల్ విరగ్గొట్టి దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు.

స్వాధీనం చేసిన వాహనాలు

గ్లామర్ బైక్, %ూా-36-్గ%-4694,పల్సర్ బైక్ %ూా-07-ఖణ%-6756,పల్సర్ బైక్ %- ూా-07-ఖీజీ%-4081,హీరో స్ప్లెండర్ ప్లస్ %- ూా-07-ఖీజీ%-7674 నాలుగు బైకులు, రూ. 2 లక్షలు నగదు రికవరీ చేసినట్టు పేర్కొన్నారు. నిందితులను రిమాండ్ కు తరలించినట్టు పేర్కొన్నారు.




ఈ కేసు ఛేదనలో శంషాబాద్ డిసిపి రాజేశ్, అడిషనల్ డిసిపి కె.పూర్ణచందర్, షాద్‌నగర్ ఏసిపి ఎస్.లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ పి.విజయ్ కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, డి.ఎస్.ఐ జి.శివరెడ్డితో పాటు క్రైమ్ టీమ్ సభ్యులు రవీందర్, సంతోష్, కర్ణాకర్, జాకీర్, రాజు కీలక పాత్ర పోషించారు. కేసు చేదించిన పోలీసులకు రివార్డులను ప్రశంస పత్రాలను అందించారు.

## రాజీవ్ స్వగృహ జలజ ప్రాజెక్టు కొనుగోలు చేసిన తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్


- స్వగృహ కార్పొరేషన్ కు రూ. 87.41 కోట్ల ఆదాయం

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబరు-8:రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన జలజ టౌన్ షిప్ విక్రయ ప్రక్రియ సోమవారం నాడు ముగిసింది. ఈ సుమారు 9.5 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్లుగా నిర్మించిన ఈ టౌన్ షిప్ ను తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహకార గృహ నిర్మాణ సంఘం రూ. 87.41 కోట్ల కు కొనుగోలు చేసిందని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు.

ఈ టౌన్ షిప్ విక్రయానికి సంబంధించి రెండు నెలల క్రితం నోటిఫికేషన్ ద్వారా ఆసక్తి ఉన్న ఉద్యోగ సహకార సంఘాలు, బిల్డర్లు, డెవలపర్స్ ఇతరత్రా గ్రూప్ హౌసింగ్ పై ఆసక్తి ఉన్న సంస్థల నుంచి రూ. 5 కోట్ల ఇఎండి గా నిర్దారిస్తూ దరఖాస్తులను ఆహ్వానించారు. చదరపు గజానికి నామమాత్రంగా రూ. 1150/- ధరను నిర్ధారించి, ఒకటి కంటే సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన పక్షంలో లాటరీ ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. అధికారుల సమక్షంలో సోమవారం నాడు ఖమ్మం జలజ టౌన్ షిప్ లో నిర్వ హించిన ప్రక్రియలో నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారికి కేటాయించినట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ తెలిపారు. ప్రస్తుత ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని పోలేపల్లిలో నిర్మించిన ఈ ప్రాజెక్టులో 576 ఫ్లాట్లు అసంపూర్తిగా ఉన్నాయని, వీటి నిర్మాణం పూర్తి అయితే ఈ టౌన్ షిప్ ఖమ్మం లో ఒక ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని ఆయన పేర్కొన్నారు.

## లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- శాశ్వతంగా నిలిచిపోయేలా బాలుర వసతి గృహం నిర్మించాలి
- ఖమ్మం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్ 08: లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి సోమవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో 3 కోట్ల రూపాయల చేపట్టిన వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, 30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, ఖమ్మం నగర పాలక సంస్థ 9వ డివిజన్ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 66 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వి. వెంకటాయపాలెం పిఏసీఎస్ వద్ద ఏర్పాటుచేసిన సిఎస్ సి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నీటిపారుదల శాఖతో రివ్యూ నిర్వహించి నష్టపోయిన గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల పంపిణీకి అవకాశం పరిశీలించాలని అన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ఖమ్మం లో పదిహేను ఎత్తిపోతల పథకాలు చేపట్టామని అన్నారు.రైతులు వరి కాకుండా ఆయిల్ పామ్, వక్క, జాజి, జాజి పత్రి వంటి లాభదాయక పంటలు సాగు చేసి శాశ్వతంగా పేదరికం నుంచి బయటపడాలని మంత్రి సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాంతాలు ఆరుతడి పంటలు వేసుకోవాలని అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపం రావడానికి వీలు లేదని అన్నారు. 3 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ కార్పొరేట్ సంస్థలకు ధీటుగా వసతి గృహాన్ని నిర్మించి పిల్లలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ఇబ్బందులు సానుకూల దృక్పథంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా విద్యా సంస్థలు ఉన్న జిల్లాలో మన ఖమ్మం 2వ స్థానంలో ఉందని అన్నారు. బీసీ హాస్టల్ నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాథమిక దశ నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 170 మంది విద్యార్థులు చదువుతున్నారని, రాబోయే విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 300కు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు.

పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. పురందర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రఘునాథపాలెం ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యూరియా "కొరత" రైతన్నల అవస్థలు.

- యూరియా పంపిణీలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి.
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల జీవితాలతో చెలగాటం.
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు.

సి కె న్యూస్, తిరుమలాయపాలెం



.తిరుమలాయపాలెం, తెలంగాణ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా కూడా యూరియా సప్లై విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు విమర్శించారు.

ఈరోజు తిరుమలాయపాలెం మండలం పెండిప్రోలు గ్రామంలోని రాయల వెంకటనారాయణ భవనంలో పసలాది వెంకన్న అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ..రాష్ట్రం మీద కేంద్రం, కేంద్రం మీద రాష్ట్రం ఒకరినొకరు నెట్టేసుకుంటూ రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. వెంటనే తెలంగాణకు సరిపడా యూరియా సరఫరా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు.నరేంద్ర మోడీ ఓట్ల దొంగతనంతో 70 మంది ఎంపీలను గెలిపించుకున్నాడు. అదే తరహాలో బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల్లో కూడా 65 లక్షల ఓట్లను చోరీ చేశారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు జరగాలని, దొంగ ఓట్ల ఆధారంగా సాగుతున్న బీజేపీ-మోడీ ప్రభుత్వాన్ని కూల్చేయాలని" నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రేపాకుల శివలింగం, తిమ్మిడి హనుమంతరావు, మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, పులిగుజ్జు వెంకటస్వామి, ఆరంపల వెంకన్న, గొడుగు విజయ్, మీగడ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# సూర్యతో కలిసి కీర్తి సురేష్



# మళ్లీ జోడీగా విజయ్, రష్మిక.. ఈసారి ఏం చేస్తారో..



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న రిలేషన్ లో ఉన్నారని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పనున్నారని అంతా వెయిట్ చేస్తున్నారు. అయితే రీసెంట్ గా న్యూయార్క్ లో జరిగిన ఇండియా డే పరేడ్ లో ఇద్దరూ కలిసి కనిపించడంతో ఊహాగానాలకు మరింత బలం చేకూరింది.అదే సమయంలో గీత గోవిందం, డియర్ కామ్రేడ్ వంటి సినిమాల తర్వాత మళ్లీ ఎప్పుడు జోడీగా నటిస్తారోనని అంతా ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా విజయ్, రష్మిక సైలెంట్ గా మూడో సినిమాను స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. యంగ్ డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో యాక్ట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి హడావుడి లేకుండా ఇటీవల హైదరాబాద్ లో ఫస్ట్ షెడ్యూల్ మొదలైనట్లు సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఆ సినిమా కథ విన్న వెంటనే రష్మిక ఓకే చెప్పారని తెలుస్తోంది. హిట్ పెయిర్ రిపీట్ అవ్వడంతో అప్పుడే ఆడియన్స్ తో పాటు ఇద్దరి అభిమానుల్లో సినిమాపై అంచనాలు భారీ రేంజ్ లో క్రియేట్ అయ్యాయి.అదే సమయంలో 1854 – 1878 మధ్య బ్రిటిష్ పాలన నేపథ్యంలో జరిగిన ఘటన ఆధారంగా సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. విజయ్ దేవరకొండ రాయలసీమ యాసలో, ఇప్పటివరకు ఎప్పుడూ పోషించని ఒక విలక్షణమైన పల్లెటూరి పాత్రలో కనిపించబోతున్నారని సమాచారం. కెరీర్ లో అలాంటి పాత్ర చేయడం ఫస్ట్ టైమ్.సినిమాలో ఎమోషన్స్, యాక్షన్ సన్నివేశాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. రాహుల్ సాంకృత్యాన్ అద్భుతమైన స్క్రీన్ ప్లేతో మూవీని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారని సమాచారం. అయితే థ్రిల్, ఎమోషన్ ను మిళితం చేసే భారీ యాక్షన్ రొమాన్స్ మూవీని ఆయన తీస్తున్నారని ఇప్పుడు తెలుస్తోంది.కాగా.. ఒకప్పుడు గీత గోవిందం మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నారు విజయ్, రష్మిక. ఆ తర్వాత డియర్ కామ్రేడ్ సినిమాతో ఆశించినంత విజయాన్ని సాధించలేకపోయారు. కానీ తమ మధ్య కెమిస్ట్రీతో మెప్పించారు. యాక్టింగ్ తో ఆకట్టుకున్నారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. మరి ఎలాంటి హిట్ అందుకుంటారో.. ఎలా మెప్పిస్తారో వేచి చూడాలి.

# కృతి శెట్టి మ్యాజిక్ ఫోటోలలో బంధించ బడింది



# గ్రే హెయిర్‌తో షాకిచ్చిన కింగ్ కొత్త లుక్



బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ ఇటీవల %-%కింగ్%-% చిత్రీకరణలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో అతడు ఏజ్డ్ మాఫియా డాన్ గా నటిస్తున్నాడు. అతడి కుమార్తె సుహానా ఖాన్ ఓ కీలక పాత్రను పోషిస్తోంది. ఈ చిత్రానికి పఠాన్ ఫేం సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఖాన్ కెరీర్ లో అత్యంత ఎగ్జయిటింగ్ ప్రాజెక్ట్ ఇది. ఎందుకంటే అతడు మొదటిసారి గారాల కుమార్తె సుహానా ఖాన్ తో కలిసి నటిస్తున్నాడు.అందుకే ఈ సినిమాకి సంబంధించిన ఎలాంటి అప్ డేట్ వచ్చినా అభిమానులు చాలా ఎగ్జయిట్ అవుతున్నారు. కింగ్ సెట్స్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు భుజం గాయం కారణంగా షారుఖ్ ఖాన్ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. కానీ ఖాన్ ఇటీవల చిత్రీకరణను తిరిగి ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే సెట్స్ నుంచి ఒక ఫోటో ఒకటి లీకవ్వడం కలకలం రేపింది. కింగ్ అధికారిక లుక్ రిలీజ్ కాకుండా ఇదెలా లీకైంది? ఒకవేళ చిత్రయూనిట్ కావాలనే లీక్ చేసిందా? అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు.గ్రే హెయిర్ తో ఖాన్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో కనిపించాడు. అతడు బ్లాక్ షేడ్స్ (కళ్లద్దాలు) ధరించి సహజమైన స్వాగ్ తో ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించాడు. %--%లుక్ పరంగా ఎలాంటి తప్పు చేయలేదు. వైట్ ఫాక్స్ బావుంది.. స్టైలింగ్ పరంగా ఈ స్పేస్ ఎగ్జయిట్‌మెంట్ ఉండాలని ఎప్పుడూ కోరుకుంటాడు. ఇది గ్రే షేడ్ యాక్షన్ డ్రామా. పెద్ద ప్లస్ పాయింట్ షార్ట్ హెయిర్ కన్ఫర్మ్.%--% అని ఒక నెటిజన్ రాసాడు. ఈ లుక్ చూడగానే కొలేటరల్ నుండి టామ్ క్రూజ్‌ని గుర్తు చేస్తుంది.. చాలా బాగుంది! అని మరొక నెటిజన్ ప్రశంసించాడు. షారూఖ్ లుక్‌ను ది లాస్ట్ ఆఫ్ అస్ నుండి జోయెల్ మిల్లర్‌తో పోల్చారు. %చా=ఖ% ఈజ్ బ్యాక్ ఎగైన్! అని మరొకరు వ్యాఖ్యానించారు.దాదాపు రెండు సంవత్సరాల విరామం తర్వాత షారుఖ్ ఖాన్ తిరిగి నటనలోకి వచ్చాడు. అతడు ఈసారి ఆసక్తికర కథాంశాన్ని ఎంచుకున్నాడు. అండర్ వరల్డ్ నుంచి ప్రమాదాలను ఎదుర్కొనే హంతకుడి పాత్రను పోషిస్తున్నాడు. గ్రే వరల్డ్ లో మనుగడ కళను నేర్చుకునే అమ్మాయిగా, ఖాన్ నుంచి శిక్షణ పొందే పాత్రను సుహానా ఖాన్ పోషించనుంది. ఈ చిత్రంలో దీపికా పదుకొనే, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్, జైదీప్ అహ్లావత్, రాణి ముఖర్జీ, అర్షద్ వార్సీ, అభయ్ వర్మ, రాఘవ్ జుయల్ తదితరులు నటిస్తున్నారు.